

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్. సబ్‌స్క్రైబ్. లైక్.


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY


సంపుటి 11 | సంచిక 57 | కర్నూలు | శనివారం ఏప్రిల్ 04 2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



## సామరస్యం, కరుణ, క్షమాగుణాలను మరింత పెంపొందించాలి: ప్రధాని మోదీ





న్యూఢిల్లీ, ఏప్రిల్ 3(శ్రీచక్ర) : ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సోదరులు ఇవాళ ఏసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ 'గుడ్ ఫ్రైడే' పాటిస్తున్నారు. ఈ తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు తన సందేశాన్ని అందించారు. ఈ పవిత్ర దినం ఆయన ఆకాంక్షించారు. గుడ్ ఫ్రైడే మనకు ఏసుక్రీస్తు చేసిన త్యాగాన్ని గుర్తు చేస్తున్న ఆయన, సమాజంలో సోదరభావం, ఆశ మనందరికీ మార్గదర్శకం అవ్వాలని ప్రధాని ఆకాంక్షించారు.

## తమిళనాడు ఎన్నికలు..

### 27 మంది అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

చెన్నై:(శ్రీచక్ర) తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే మొత్తం 27 మంది అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ పార్టీ శుక్రవారంనాడు విడుదల చేసింది. డీఎంకే కూటమిలో భాగంగా కాంగ్రెస్ మరోసారి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. శ్రీపెరుంబుదూరు నుంచి పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కె.సెల్వపెరుంతగై మరోసారి పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లోనూ ఆయన శ్రీపెరుంబుదూరు నుంచి పోటీ చేసి ఏఐఏడీఎంకే అభ్యర్థి కె.పళనిపై 11,000 అధిక్యంతో గెలుపొందారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, పొన్నేరి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే దురై చంద్రశేఖర్ మరోసారి పొన్నేరి నుంచి పోటీ చేస్తున్నారు. కృష్ణగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి డాక్టర్ ఎ చెల్ల కుమార్ పోటీలో ఉండగా, వేలచ్చేరి నుంచి జేఎంహెచ్ ఆసాన్ మౌలానా, షోలింగూర్ నుంచి ఏఎం మునిరత్నం, ఉతంగారై అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆర్ కుప్పుస్వామి పోటీ చేస్తున్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మార్చి 30న ప్రారంభమైంది. ఏప్రిల్ 6వ తేదీతో నామినేషన్ల సమర్పణ గడువు ముగియనుంది. ఏప్రిల్ 23న ఒకే విడతలో పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.



# ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం భారీ గుడ్‌న్యూస్






అమరావతి(శ్రీచక్ర) : ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని పభుత్వ ఉద్యోగులకు రూ.7,358 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదలకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆర్థికశాఖ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉద్యోగులకు రూ.7,358 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఏ మాత్రం నిధుల లభ్యత ఉన్నా పెండింగ్ బిల్లులు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. బిల్లుల చెల్లింపుల్లో చిన్న కాంట్రాక్టర్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. దాదాపు రూ.7,358 కోట్ల మేర పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యల్ని వేగవంతం చేసింది. తాజాగా ప్రభుత్వ ఉద్యోగులకు రూ.7,358 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదలపై సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన పెండింగ్ బిల్లుల చెల్లింపులపై గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థిక శాఖపై సమీక్షించారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఉద్యోగులకు ఆర్థిక వెసులుబాటు కల్పించేలా గతంలో తాను ఇచ్చిన ఆదేశాల అమలుపై అధికారులను ఆరా తీశారు. అయితే నిధుల లభ్యతను బట్టి చెల్లిస్తున్నామని.. రూ.7,358 కోట్ల విడుదలకు చర్యలు తీసుకున్నామని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. అయితే ఏ మాత్రం నిధుల లభ్యత ఉన్నా పెండింగ్ బిల్లులు చెల్లించాలని అధికారులను సీఎం ఆదేశించారు. బిల్లుల చెల్లింపుల్లో చిన్న కాంట్రాక్టర్లకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఆర్థిక శాఖతో జరిపిన సమీక్షలో భాగంగా అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం ఇప్పటికే ఉద్యోగులకు చెల్లించినవి చూస్తే.. ప్రావిడెంట్ ఫండ్ బకాయిలు రూ. 1,848 కోట్లు నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ అయ్యాయి. అలాగే గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద 4,793 మందికి సంబంధించి రూ.76 కోట్ల చెల్లింపులు పూర్తయ్యాయి. వీటితో పాటు గ్రాట్యుటీ బకాయిలు రూ.3,411 కోట్లు, లీవ్ ఎన్ రూ.1,800 కోట్లు విడుదలయ్యాయి. ఇక పోలీస్ శాఖకు సంబంధించి అదనపు సరెండర్ లీవుల నిమిత్తం రూ.223 కోట్ల బిల్లుల విడుదల ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి కానుంది.

# మండుతున్న ఎండల వేళ పిడుగులు, భారీ వర్షాలు

### - ఈ జిల్లాలకు తాజా హెచ్చరిక..!!

వాతావరణంలో భిన్న పరిస్థితులు నెలకొన్నాయి. మండుతున్న వేళ అకాల వర్షాలు రెండు రాష్ట్రా ల్లో కొనసాగుతున్నాయి. తాజాగా ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ ఏపీలోని పలు జిల్లాలకు పిడుగు పాటు హెచ్చరిక చేసింది. రాగల మూడు గంటల్లో అల్లూరి, పోలవరం జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అలర్ట్ జారీ అయ్యాయి. ఇదే సమయంలో 40-60కిమీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.ఏపీ, తెలంగాణలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.. ఓ వైపు ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుంటే... మరోవైపు అక్కడక్కడ వర్షాలు సైతం కురుస్తున్నాయి. ఈ క్రమంలో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, దాని పరిసర ప్రాంతాలపై ఒక ఉపరితల ఆవర్తనము సగటు సముద్ర మట్టానికి 1.5 నుండి 3.1 కిలోమీటర్ల మధ్య ఎత్తులో విస్తరించి ఉన్నది. వీటి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావ రణం పై అలర్ట్ జారీ చేసింది. శనివారం, ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. పలు జిల్లాలకు వర్షాల హెచ్చరిక



అదే విధంగా ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉందని చెప్పిన విపత్తుల నిర్వహణ శాఖ... ఈదురు గాలులు గంటకు 30-40 కిలోమీటర్లు వేగముతో వీస్తాయని అప్రమత్తం చేసింది. శని, ఆదివారాల్లో దక్షిణ కోస్తాలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంటుందని పేర్కొంది. తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. ఈదురు గాలులు గంటకు 30-40 కిలోమీటర్లు వేగముతో వీస్తాయని అంచనా వేసింది. అదే విధంగా రానున్న మూడు రోజులు తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. చాలా జిల్లాల్లో శుక్రవారం.. అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా గా వెల్లడించారు.

# నీటిపారుదల శాఖ అధికారులపై మంత్రి నిమ్మల సీరియస్..



విజయవాడ:(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ అధికారుల తీరుపై మంత్రి నిమ్మల రామానాయుడు సీరియస్ అయ్యారు. విధి నిర్వహణలో అలసత్వంపై మంత్రి ఆగ్రహించారు. నియోజకవర్గాల వారీగా కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత పనుల అంచనాల తయారీపై అధికారులతో మంత్రి నిమ్మల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంచనాల తయారీపై ఇరిగేషన్ అధికారులు అలసత్వం ప్రదర్శించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏప్రిల్, మే నెలల్లో చేయాల్సిన పనులకు సంబంధించి ఇంకెప్పుడు అంచనాలు రూపొందిస్తారని సీఈలను మంత్రి ప్రశ్నించారు.గతంలో ఏప్రిల్, మేలో చేసే పనులకు జూన్‌లో అనుమతులు ఇచ్చేవారని.. గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా ఇప్పుడూ ప్రవర్తిస్తామంటే ఊరుకునేది లేదన్నారు. ఇరిగేషన్ అధికారులు ఇకనైనా తీరు మార్చుకోవాలని మంత్రి నిమ్మల హితవు పలికారు. ఆదివారం సాయంత్రంలోగా అంచనాలు సమర్పించాలని సీఈలకు ఆదేశాలు జారీ చేశారు. గడువులోగా అంచనాలు సమర్పించని సీఈలు సోమవారం నాడు అమరావతి సచివాలయానికి వచ్చి సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికలు తీయకపోవడంతో సాగునీరందక గత ఐదేళ్ల పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చాక అత్యవసర పనుల కింద నిధులు కేటాయించి, చివరి ఎకరం వరకూ సాగు నీరందించేలా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి నిమ్మల పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఆదేశాలతో కాలువల మరమ్మతు పనులు చేపట్టామని మంత్రి వెల్లడించారు. ఈ సమావేశానికి ఈఎన్సీ నరసింహమూర్తి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీఈలు, ఆ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# రాజధాని అమరావతికి.. త్వరలో పిన్‌కోడ్




అమరావతి, ఏప్రిల్ 03(శ్రీచక్ర) : రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బిల్లు ఆమోదం పొందిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకంతో ఈ బిల్లు.. ఒకటి రెండు రోజుల్లో గెజిట్‌గా మారనుంది. ఈ క్రమంలో అమరావతి నూతన రాజధానికి త్వరలోనే సరికొత్త పిన్ కోడ్ (ఖఎఔ ఊాఆఇ)ను తపాలా శాఖ విడుదల చేయనుంది. దీంతో ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అమరావతిగా భారత తపాలా శాఖ ద్వారా అధికారికంగా గుర్తింపు లభించనుంది.అడ్వకేట్, సామాజిక కార్యకర్త వి. రమేశ్ చంద్ర వర్మ దాఖలు చేసిన ఫిర్యాదుపై తపాలా శాఖ శుక్రవారం స్పందించింది. అలాగే రాజధాని ప్రాంతంలో జనరల్ పోస్ట్ ఆఫీస్ (ఉఖా) నిర్మాణానికి ఇప్పటికే భూమిని సేకరించినట్లు వెల్లడించింది. ఈ జీపీఓ నిర్మాణం పూర్తయిన వెంటనే సర్కిల్ కార్యాలయ అనుమతితో కొత్త పిన్ కోడ్‌ను కేటాయించనున్నట్లు తెలిపింది.ఆధార్, పాస్‌పోర్ట్ సేవలతో పాటూ ప్రత్యేక పిన్ కోడ్ కోసం అడ్వకేట్ రమేష్ చంద్ర వర్మ ఇచ్చిన సూచనలను తాము పరిగణనలోకి తీసుకుంటామని పోస్టల్ శాఖ స్పష్టం చేసింది. అంతవరకు ప్రస్తుతం ఉన్న సబ్-ఆఫీసుల ద్వారా ఈ సేవలు కొనసాగుతాయని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన (సవరణ) బిల్లు - 2026 నేపథ్యంలో రైతుల సంక్షేమం, పాలనా సౌలభ్యం కోసం సాగించిన ఈ పోరాటంలో ఇది కీలక అడుగు అని అడ్వకేట్ రమేశ్ చంద్ర వర్మ వెల్లడించారు.

# అరిదమన్ అనేది ఒక శక్తి: కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్



విశాఖపట్నం, ఏప్రిల్ 03(శ్రీచక్ర) : అరిదమన్ అనేది ఒక పదం కాదని.. ఒక శక్తి అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. శుక్రవారం విశాఖపట్నంలో భారత్ తన మూడో స్వదేశీ అణు బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిదమన్‌ను ఆయన నౌకాదళంలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. భారత్ మూడో స్వదేశీ అణు సబ్‌మెరైన్ అరిదమన్ అని తెలిపారు.దీంతో సముద్ర ఆధారిత అణు నిరోధకశక్తి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో పని చేస్తున్న నావెల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లెబోరెటరీ (ఎన్ఎస్‌టీఎల్)ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అందులోని కావిటేషన్ టన్నెల్‌కు సైతం ఆయన శంకుస్థాపన చేశారు.2016లో ఐఎన్ఎస్ అరిహంత్, 2024 ఆగస్టులో ఐఎన్ఎస్ అరిఘాట్‌ల సరసన తాజాగా ఐఎన్ఎస్ అరిదమన్ చేరింది. అరిదమన్ చేరికతో.. అణుశక్తితో నడిచే బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గాములను సొంతంగా నిర్మించి, నిర్వహిస్తున్న అగ్రరాజ్యాలు అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా వంటి ఎంపిక చేసిన దేశాల క్లబ్‌లో భారత్ చేరింది. ఈ జలాంతర్గాములు శత్రువుల కంటపడకుండా నెలల తరబడి సముద్రగర్భంలో ఉంటాయి. శత్రు దేశాల నుంచి అణు దాడి జరిగితే.. సముద్రం లోపలి నుంచే దీటుగా ఇవి బదులిస్తాయి.

# ఎమ్మెల్యే అరవింద బాబుపై సీఎం చంద్రబాబు సీరియస్

అమరావతి:(శ్రీచక్ర) పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. పార్టీ పరువుకు భంగం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇటీవల తాను చెప్పిన వ్యక్తికి లీగల్ అడ్వైజర్ పోస్ట్ ఇవ్వలేదని అరవింద బాబు హల్ చల్ చేశారు. ఏకంగా పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ విషయం కాస్తా పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లింది. ఎమ్మెల్యేతో మాట్లాడాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి అరవింద బాబును పల్లా శ్రీనివాసరావు పిలిపించారు. ఎస్పీ కార్యాలయంలో బైఠాయించడంపై వివరణ కోరారు. ఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారని.. ఇది ఎంతమాత్రం సహించరాని విషయమని అరవింద బాబుకు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. లీగల్ అడ్వైజర్ నియామకం జరగకపోతే పార్టీ జిల్లా అధ్యక్షుడు, రీజనల్ కోఆర్డినేటర్ లేదా తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. అంతేకాని ఇలా పార్టీ పరువుపోయేలా ప్రవర్తించడం ఏంటని నిలదీశారు.ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో బైఠాయించడం, పార్టీ పరువుకు భంగం కలిగించే ప్రయత్నాలను ఖండించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే పార్టీ తరఫున తీవ్ర చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు. అయితే, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటానని ఎమ్మెల్యే అరవింద బాబు హామీ ఇచ్చారు.

# సంపాదకీయం

## రాష్ట్రాల్లో చట్టంగా మారుతున్న యూసీసీ

దేశవ్యాప్తంగా పలు రాష్ట్ర అసెంబ్లీలు యూనిఫాం సివిల్ కోడ్ బిల్లుకు వరుసగా ఇప్పుడు అది చట్టంగా మారనుంది. ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) అవసరంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు.ఒకే కుటుంబంలో ఇద్దరికి భిన్నమైన నిబంధనలు వర్తించకూడదు. అసలు ఒకే ఇంట్లో రెండు విధానాలు ఎలా సాధ్యం?" అని ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఒకవేళ ఒకే ఇంట్లోని కుటుంబంలో ఇద్దరు వ్యక్తులకు రెండు రకాల చట్టాలుంటే, ఆ ఇల్లు నడవదు" అని అన్నారు.చట్టం కూడా సమానత్వం గురించే మాట్లాడుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని మోదీ అన్నారు.ఈ బిల్లు మహిళలకు ప్రయోజనకరమని ప్రజావేదికల పైనా, మీడియాతోనూ, శాసనసభలోనూ మంత్రులు పదేపదే చెబుతున్నారు. ఈ బిల్లు ఆమోదం పొందాక, గుజరాత్‌లో మహిళల స్థితిగతులు, లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌ల గురించి కూడా చర్చ మొదలైంది.ఈ బిల్లు వల్ల మహిళలకు పెద్దగా ప్రయోజనం ఉండదని, పైగా సామాజిక సమస్యలు పెరుగుతాయని కొందరు నిపుణుల అభిప్రాయం. మరోవైపు, అణగారిన వర్గాల మహిళలకు ఈ బిల్లు వల్ల మేలు జరుగుతుందని మరికొందరు అంటున్నారు.యూనిఫాం సివిల్ కోడ్ బిల్లులో మహిళల కోసం ఉన్న ముఖ్యమైన నిబంధనలు ఏమిటి, వారికి ఎలాంటి కొత్త హక్కులు కల్పించబోతున్నారు?నిపుణులు ఏమంటున్నారు?ప్రతి మహిళకు వారసత్వ ఆస్తిలో సమాన వాటా లభిస్తుంది. మతం ఆధారంగా మహిళల కోసం ఎటువంటి ప్రత్యేక నిబంధనలు ఉండవుసామాజిక సంప్రదాయాల ప్రకారం ఇచ్చే విడాకులు కాకుండా, కోర్టు ద్వారా మంజూరయ్యే విడాకులు మాత్రమే చెల్లుబాటు అవుతాయి.వివాహం ప్రతి మతంలో వారి ఆచారాల ప్రకారం చేసుకోవచ్చు, కానీ వివాహం రిజిస్ట్రేషన్ చేయించుకోవడం తప్పనిసరి.లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్న మహిళను భాగస్వామి వదిలేస్తే, ఆమెకు భరణం పొందే హక్కు ఉంటుంది, వారికి పుట్టిన బిడ్డకు వారసత్వ హక్కులు లభిస్తాయి.వారసత్వ ఆస్తికి సంబంధించి ఎటువంటి వీలునామా రాయకపోతే స్థిరాస్తులు, చరాస్తులలో మహిళకు సమాన హక్కు లభిస్తుంది.ఏ మతంవారైనా సరే ఒక భార్య ఉండగా రెండో వివాహం చేసుకోకూడదనే నియమం తీసుకొచ్చారు.భర్త విడిచిపెట్టిన మహిళలకు న్యాయం చేసే అంశం కూడా ఈ బిల్లులో ఉంది.కోర్టు ద్వారానే కచ్చితంగా విడాకులు తీసుకోవాలనే నిబంధన గురించి రిటైర్డ్ జడ్జి జ్యోత్స్నా యాజ్ఞిక్ మాట్లాడారు."యూనిఫాం సివిల్ కోడ్‌లో సామాజిక పద్ధతుల్లో ఇచ్చే విడాకులను అంగీకరించే బదులు, కోర్టు ద్వారానే విడాకులు తీసుకోవడం తప్పనిసరి చేశారు. అయితే ప్రస్తుత పరిస్థితిని గమనిస్తే, ఫ్యామిలీ కోర్టులలో ఇప్పటికే విడాకుల కేసులు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. అటువంటప్పుడు రాబోయే రోజుల్లో విడాకుల కేసుల భారం మరింత పెరుగుతుంది" అన్నారు యాజ్ఞిక్."ప్రస్తుతం చాలా కులాల్లో సామాజిక పద్ధతుల్లో జరిగే విడాకులు ఇకపై చెల్లకుండా పోతాయి. దీనివల్ల ఫ్యామిలీ కోర్టుల్లో కేసుల పరిష్కారానికి ఎక్కువ సమయం పడుతుంది. కొన్ని కేసుల్లో తక్కువ వయసున్న అమ్మాయిలు లేదా అబ్బాయిల విడాకుల పిటిషన్లు సరైనవే అయినప్పటికీ, ఇటువంటి పరిస్థితుల్లో కేసులు సుదీర్ఘకాలం కొనసాగుతాయి. దీనివల్ల విడాకుల తర్వాత తిరిగి వివాహం చేసుకునే అవకాశం చాలామందికి తగ్గిపోతుంది" అని జ్యోత్స్నా యాజ్ఞిక్ చెప్పారు."చాలా సమాజాలలో 'లేఖణి', 'సాటాపాటా' వంటి ఆచారాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇటువంటి సంప్రదాయ పద్ధతుల ద్వారా జరిగే విడాకుల ప్రక్రియ దుర్వినియోగమవుతున్నట్లు 2021 చివరిలో గుజరాత్ హైకోర్టులో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ నానావతి ధర్మాసనం గుర్తించింది. అయినప్పటికీ, నేటికీ ఈ పద్ధతులు కొనసాగుతున్నాయి. తక్కువ చదువుకున్నవారు, ఆత్మగౌరవం కోసం విడాకులు తీసుకునే మహిళలు ఈ పద్ధతుల ద్వారా విడాకులు పొందినా స్వల్ప కాలంలోనే మరో వివాహం చేసుకోగలుగుతున్నారు. ఇప్పుడు కోర్టులలో ఇటువంటి కేసుల భారం పెరిగి, న్యాయమూర్తుల సంఖ్య తక్కువగా ఉంటే, కొన్ని కులాలకు చెందిన మహిళలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని ఆమె అభిప్రాయపడ్డారు."మహిళలకు అత్యంత ప్రమాదకరమైన నిబంధన ఏదైనా ఉందంటే, అది లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌కు గుర్తింపునివ్వడమే. ఈ సంబంధాలను రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరి చేశారు. గతంలో లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉండేవారు సమాజానికి భయపడేవారు. కానీ ఇప్పుడు బహిరంగంగా, చట్టబద్ధంగా ఇటువంటి సంబంధాల్లో ఉండవచ్చు. కొత్త తరంలో లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లకు ఈ విధంగా గుర్తింపు లభిస్తే, సమాజాన్ని ఏకంగా ఉంచే వివాహ వ్యవస్థ బలహీనపడిపోతుంది. ఇది రాబోయే రోజుల్లో ప్రమాదకరం" అని న్యాయవాది పూజా ప్రజాపతి అభిప్రాయపడ్డారు"లివ్-ఇన్ రిలేషన్‌షిప్ ద్వారా జన్మించిన బిడ్డకు కూడా హక్కులు కల్పించే అంశం ఈ చట్టంలో ఉంది. ఈ సంబంధాల వల్ల కలిగే పిల్లల విషయంలో స్త్రీ, పురుషుల మధ్య కొత్త చట్టపరమైన వివాదాలు తలెత్తుతాయి. లివ్-ఇన్‌లో ఉన్న మహిళపై ఆరోపణలు వస్తే, కొత్త గొడవలు మొదలయ్యే అవకాశం ఉంది. దీనివల్ల మహిళలకు ఎక్కువ నష్టం కలగవచ్చు. అంతేకాకుండా, 18 నుంచి 21 ఏళ్ల లోపు యువతీ యువకులు లివ్-ఇన్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాలనే నిబంధన ఉంది. దీనివల్ల కొత్త సామాజిక సంఘర్షణలు మొదలవుతాయి. ఈ యూనిఫాం సివిల్ కోడ్ వల్ల దీర్ఘకాలంలో ప్రయోజనం కంటే వివాహ వ్యవస్థకే ముప్పు పొంచి ఉంది" అని చెప్పారు.యూనిఫాం సివిల్ కోడ్ ద్వారా విడాకుల కేసుల్లో మహిళలకు తక్షణమే భరణం అందడం, వివాహం జరిగిన ఏడాది తర్వాతే విడాకుల కేసు దాఖలు చేయాలనే నిబంధనలు మంచి పరిణామాలే. అయితే, మహిళలకు దీనివల్ల ఏవో పెద్దఎత్తున ప్రయోజనాలు కలుగుతాయని మాత్రం అనిపించడం లేదు" అని పూజా ప్రజాపతి అన్నారు.

## శ్రీసిటీలో రూ.70 కోట్ల పెట్టుబడితో రాక్‌వర్త్ పరిశ్రమ విస్తరణ

## సిఎస్ఆర్ ద్వారా 100 మంది పిల్లలకు విద్యా సాయం





శ్రీసిటీ,ఏప్రిల్ 03(శ్రీచక్ర):ఆఫీస్ ఫర్నిచర్ తయారీ అగ్రగామి సంస్థ రాక్‌వర్త్ సిస్టమ్స్ ఫర్నీచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సుమారు రూ.70 కోట్ల పెట్టుబడితో తమ శ్రీసిటీ తయారీ యూనిట్‌ను విస్తరించనుంది. నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభం సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ శైలేష్ కుమార్ సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి కంపెనీ ఆవరణలో సంప్రదాయ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ విస్తరణ ప్రణాళికను ప్రకటించారు.అలాగే, కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా తన తల్లి జ్ఞాపకార్థం మీనాదేవి మెమోరియల్ ఫౌండేషన్ పేరిట ఆర్థికంగా వెనుకబడిన కంపెనీ కార్మికుల కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్యా సహాయం అందిస్తున్నట్లు శైలేష్ కుమార్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2026?27 విద్యా సంవత్సరానికి 37 మంది కొత్త లబ్ధిదారులకు సుమారు రూ.67 లక్షల విలువైన విద్యా సహాయం చెక్కులను పంపిణీ చేసిన ఆయన, దీనితో కలిపి ఇప్పటివరకు 100 మంది పిల్లలకు ఈ సాయం అందించామని తెలిపారు. తమ సంస్థ సామాజిక బాధ్యత పట్ల కట్టుబడి ఉందని, విద్యారంగ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ, మరెంతో మంది విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.దీనిపై స్పందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ప్లాంట్ విస్తరణతో శ్రీసిటీ పారిశ్రామిక వృద్ధికి తోడ్పడటమే కాకుండా, సంస్థ చేపట్టిన విద్యా చేయూత కార్యక్రమాలు ఆదర్శనీయమంటూ రాక్‌వర్త్ యాజమాన్యాన్ని అభినందించారు. 2011లోశ్రీ సిటీలో స్థాపించబడిన రాక్‌వర్థ్ సంస్థ ఆధునిక తయారీ సాంకేతికతలతో ఆఫీస్ ఫర్నిచర్ ఉత్పత్తిలో ప్రముఖ స్థానం సంపాదించింది.సుమారు400మందికి ఉపాధి కల్పిస్తూ, అందులో 90 శాతం స్థానిక ఉపాధికి పెద్దపీట వేసింది.

## ఏపీ రాజధానిగా అమరావతి ఏర్పాటు రాష్ట్రానికి శుభ సూచికం





వరదయ్యపాలెం ఏప్రిల్ 3(శ్రీ చక్ర) ఇకపై ప్రోటోకాల్ ఉల్లంఘనను సహించేది లేదు ఎమ్మెల్యే ఆదిమూలంవిలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా అమరావతి ఏర్పాటు చేయడం రాష్ట్రానికి శుభ సూచికమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.శుక్రవారం పిచ్చాటూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ అమరావతి రాజధానిగా మార్చి 28న ఏపీ శాసన సభలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేసిన సంగతిని గుర్తు చేశారు.వెంటనే ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపి ఎప్రిల్ ఒకటిన లోక్ సభలో. రెండువ తేదీన రాజ్యసభలో.మూజువాణి ఓటు తో ఆమోదం పొందేలా చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ కి, మంత్రి నారా లోకేష్ కి, ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఈ అమరావతి బిల్లుకు ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ సహా అన్నీ పార్టీలు మద్దతు తెలపడం శుభ పరిణామం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తదుపరి ప్రక్రియలో భాగంగా రాష్ట్రపతి ఆమోదం కోసం బిల్లును పంపారని, ఒకటి రెండు రోజుల్లో రాష్ట్రపతి ఆమోదం పొంది ఏపీ రాజధాని అమరావతి అనే అధికారిక ప్రకటన వెలువడనుందని ఆదిమూలం వివరించారు.ప్రజా రాజధాని అమరావతి ఏర్పాటు పై రాష్ట్రంతో అన్నీ వర్గాల ప్రజలు సంబరాలు చేసుకుంటున్నాం న్నారని, త్వరలో పండుగ వాతావరణంలో ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రోటోకాల్ ఉల్లంఘనను సహించేది లేదుఇకపై ప్రోటోకాల్ ఉల్లంఘనను సహించేది లేదని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.నియోజకవర్గంలోని ప్రతి అధికారి భారత రాజ్యాంగ బద్దంగా ప్రోటోకాల్ ను విధిగా పాటించాలని ఎమ్మెల్యే ఆదిమూలం సూచించారు.అనంతరం బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా చేశారు.ఈ కార్యక్రమ ంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన.

### కిడ్నీ బాధితులకు తీరనున్న కష్టాలు

### మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం, ఎప్రిల్ 3 (శ్రీచక్ర)కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రామచంద్రపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆరు పడకల డయాలసిస్ సెంటర్ భవన నిర్మాణానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్ శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణానికి రూ.16 లక్షల సిఆర్ఎస్ నిధులు ద్వారా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని తెలిపారు. డయాలసిస్ వంటి అత్యవసర చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులను ఈ సెంటర్ తొలగిస్తుందని అన్నారు.ప్రభుత్వం ఆరోగ్య రంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. నారా లోకేష్ , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతమవుతోందని అన్నారు.ఈ డయాలసిస్ సెంటర్ ద్వారా కిడ్నీ రోగులకు తక్కువ ఖర్చుతో, సులభంగా చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ ప్రవీణ్, స్థా ని క ,ప్ర జా ప్ర తి నిధులు, వైద్య సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చేదువాడ బ్రిడ్జి వద్ద అప్రోచ్ రూపంలో పొంచి ఉన్న ప్రమాదం!

సంబంధిత శాఖ అధికారులు దృష్టి పెట్టాలి.

కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు



కాజులూరు, ఎప్రిల్ 3( శ్రీచక్ర)కాజులూరు మండలం చేదువాడ బ్రిడ్జి వద్ద అప్రోచ్ పనులు పూర్తి కాకపోవడంతో ప్రమాదం పొంచి ఉందని వీటికి వెంటనే పరిష్కారం చూపాలని కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సంబంధిత శాఖ అధికారులను కోరారు. ఈ మేరకు మన ఊరు మన జెండా, కార్యక్రమంలో భాగంగా, కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ తోపాటు పలువురు మండల బిజెపి శ్రేణులు మండల పరిధిలో గ్రామాల్లో పర్యటించిచారు. పర్యటనలో భాగంగా చేదువాడ బ్రిడ్జి వద్దకు చేరుకున్న బిజెపి శ్రేణులు ఇక్కడ ఇటీవల జరిగిన రహదారి నిర్మాణం పనులు కారణంగా రోడ్డుకు సంబంధించిన ఇరువైపులా ఉండూరు, మంజేరు, వెళ్లే రహదారిలో అప్రోచ్లు ప్రమాదకరంగా ఉండడానికి గమనించారు . దీంతో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లోనూ భారతీయ జనతా పార్టీ స్థూపాలు వేసే దిశగా కార్యాచరణ రూపొందించామని పేర్కొన్నారు, ఈపర్యటనలో భాగంగా చేదువాడ బ్రిడ్జి దగ్గర, సింగిల్ రోడ్డు హైట్ ఉండి, ఇటు ఉండూరు వైపుకు, అటు మంజేరు వైపుకు, అప్రోచ్, చాలా ప్రమాదకరంగా ఉండడాన్ని గమనించామన్నారు, వెంటనే అధికారులు అప్రమత్తం అవ్వాలని, ఈ అప్రోచ్ పనులు వెంటనే పూర్తి చేసి ప్రమాదరహిత రవాణా సౌకర్యం, వాహనాలకు ప్రజలకు మెరుగుపరచాలని అధికారులను ఆయన కోరారు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రోడ్ల విషయంలో చాలా స్పష్టత వైఖరి వ్యవహరించి, నాణ్యతతో కూడిన వేగవంతమైన రవాణా సౌకర్యం అందేలా చర్యలు చేపట్టి ప్రజలకు సౌకర్యం కల్పించడంలో సఫలీకృతం అయ్యారని అన్నారు.అయితే అధికారులు దీనిని నిర్లక్ష్యం చేస్తే చూస్తుంటే ఊరుకునేది లేదని, ఈ విషయం మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు, వాసంశెట్టి రామకృష్ణ నిమ్మన రాజేష్, పెందుర్తి సత్యనారాయణ పెంకే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే - ప్రభుత్వ లక్ష్యం

### సేవా సంస్థలు తోడ్పాటు సమాజంలో మార్పుకు నాందిమంత్రి వాసంశెట్టి సుభాష్




కాజులూరు, ఎప్రిల్ 3 ( శ్రీచక్ర)కాజులూరు మండలం జగన్నాథగిరి లో పేద ప్రజలకు చేయూతగా, అనాథలకు రక్షకంగా నిలుస్తున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.పి-4 కార్యక్రమంలో భాగంగా "మార్గదర్శి బంగారు కుటుంబం"లో భాగంగా ఒక పేద కుటుంబానికి నూతన గృహ నిర్మాణానికి ఫౌండేషన్ అందించిన సహాయం ప్రశంసనీయమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్మించిన నూతన గృహం గృహప్రవేశ కార్యక్రమానికి మంత్రి హాజరై కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, నారా లోకేష్ మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగవంతంగా అమలవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాజులూరు ఎంపీడీవో రాంబాబు , సొసైటీ పర్సన్ నల్లా వసంత హరిణి ,పి. రాజా,తెలుగుదేశం పార్టీ నాయకులు ధవులూరు సురేష్ ,యాళ్ళ సత్తిబాబు,అమలకంటి సత్తిబాబు,చిక్కాల దొరబాబు,బోండా వెంకన్న,గొప్పన లక్ష్మి, సొసైటీ అధ్యక్షులు కొండమూరి సత్యనారాయణ,సంపతి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన వసతులపై కలెక్టర్ దృష్టి

**ఎస్సీ, బీసీ హాస్టళ్ల పనితీరును మెరుగుపరచాలని ఆదేశం**
**విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, సదుపాయాలు కల్పించాలి**
**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

నంద్యాల, ఏప్రిల్ 03 (శ్రీచక్ర): జిల్లాలోని ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాల పనితీరును మరింత మెరుగుపరచి, విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించడంలో అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంక్షేమ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలపై సంబంధిత సంక్షేమ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సోషల్ వెల్ఫేర్ శాఖ పనితీరు తగిన స్థాయిలో ఉన్నప్పటికీ, బీసీ వెల్ఫేర్ శాఖ పనితీరు ఆశించిన స్థాయిలో లేదని పేర్కొన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందుతున్నదో లేదో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి హాస్టల్‌లో మెనూ వివరాలతో పెద్ద హోర్డింగ్‌లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంక్షేమ అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, హాస్టళ్లలో నివసిస్తున్న పేద విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి, మెరుగైన




వసతులు కల్పించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆహార నాణ్యత, వార్డెన్ల పనితీరు, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. జిల్లాలో నిర్వహించిన సమీక్షలో కొన్ని హాస్టళ్లు అత్యల్ప సానుకూలత సాధించగా, మరికొన్ని హాస్టళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు వెల్లడైందన్నారు. మంచి పనితీరు కనబరిచిన హాస్టళ్లను అభినందిస్తూ, తక్కువ పనితీరు కనబరిచిన హాస్టళ్ల వార్డెన్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, "జీరో వేస్ట్ ఇన్‌స్టిట్యూషన్స్" లక్ష్యంతో ప్రతి హాస్టల్ మరియు ప్రభుత్వ సంస్థలో వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. తడి చెత్తతో కంపోస్ట్ తయారీ, చెత్త వర్గీకరణ కోసం గ్రీన్, బ్లూ, రెడ్ బిన్‌ల ఏర్పాటు, పొడి చెత్త ద్వారా ఆదాయం సాధించడం వంటి చర్యలను తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. హాస్టల్ ప్రాంగణాల్లో మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించి వచ్చదనాన్ని పెంచాలని సూచించారు. వసతి గృహాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఆహార నాణ్యత, వార్డెన్ అందుబాటు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. హాస్టళ్లలో ఆర్.ఓ ప్లాంట్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ సంక్షేమ వసతి గృహాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు

# విజయనగరంలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





ఆళ్ళగడ్డ, ఏప్రిల్ 03 (శ్రీచక్ర): గత నాలుగు రోజులుగా ఆళ్ళగడ్డ మండలం విజయనగరం గ్రామంలోని శ్రీ రామాలయం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలు శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి. మూడురోజుల పాటు స్థానిక భజన మండలిచే భజనలు, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ చే ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ధార్మిక వ్యాప్తి కోసం ఆలయం ఉన్న ఏ గ్రామంలోనైనా ముందుగా కోరుకున్న ప్రదేశాలలో తిరుమల తిరుపతి దేవస్థానముల సంపూర్ణ సహకారంతో ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నామని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భవనం వేణుగోపాల్ రెడ్డి, టి.శ్రీనివాస రెడ్డి, బి.సుబ్బారెడ్డి, ఎ. సుబ్బారెడ్డి, బి.వి.సుబ్బారెడ్డి, బి. శ్రీనివాసులు రెడ్డి, హార్మోనిష్టు నాగేంద్రమ్మ, భజన మండలి సభ్యులు రాజేశ్వరి, కృష్ణవేణి, కల్పన, శిరీష, ఈశ్వరమ్మ, వెంకటరత్నమ్మ, బి. కోటేశ్వరమ్మ, అనంతలక్ష్మి, శ్రావణి, మస్తానమ్మ, పుల్లమ్మ, ప్రసన్న, వెంకాయమ్మ, నవభారతి, బి. సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త

**ఫోన్ పే, గూగుల్ పే వంటివి చేయించుకోవద్దు**
**ఏటీఎంల వద్ద అప్రమత్తంగా ఉండాలి**
**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

కర్నూలు, ఏప్రిల్ 3(శ్రీచక్ర): ఇటీవల ఏటీఎం కేంద్రాల వద్ద అపరిచిత వ్యక్తులు అత్యవసరం ఉందని చెప్పి, డబ్బులు తీసుకొని ఫోన్ పే చేసినట్లు చూపించి అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని ముఖ్యంగా ఫోన్ పే ద్వారా డబ్బులు పంపుతాము" అంటూ మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా ప్రజలకు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోసం ఎలా జరుగుతోంది? అపరిచితులు ముందుగా డబ్బులు తీసుకుంటారు. తరువాత ఫోన్‌పే / ఇతర డిజిటల్ యాప్ ద్వారా డబ్బులు పంపినట్లు చూపిస్తారు. కానీ ఆ డబ్బులు బ్యాంక్ ఖాతాలో జమ కావు లేదా "హోల్డ్"లో పడిపోతాయి. బాధితులు డబ్బులు కోల్పోవడంతో పాటు, వారి బ్యాంక్ ఖాతాలు / డిజిటల్ అకౌంట్లు బ్లాక్ అయ్యే ప్రమాదం ఉంటుంది. సైబర్ నేరగాళ్ళు ఈ విధానంలో "మ్యూల్ అకౌంట్లు" ఉపయోగించి మోసాలు చేస్తున్నారు. ఏటీఎం కేంద్రాల వద్ద అపరిచితుల సహాయం తీసుకోవద్దు, తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దు. అత్యవసరం" అంటూ నమ్మించే వ్యక్తులను నమ్మవద్దు. మీ బ్యాంక్ వివరాలు, ఆఖలు ఎవరికీ ఇవ్వొద్దు. అనుమానాస్పద వ్యక్తులను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. సైబర్ మోసం జరిగితే వెంటనే: 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి. లిలిలి.ఇ.ఎవతీఇతీతిఎవ.ణనీల.తిని? లో ఫిర్యాదు నమోదు చేయండి. ఒక గంటలోపు ఫిర్యాదు చేస్తే డబ్బు తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కర్నూలు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఇలాంటి సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు



# ఘనంగా మహంతేశ్వర స్వామి ఆరాధన మహోత్సవాలు,



కౌతాళం, ఏప్రిల్, 3 (శ్రీ చక్ర): కౌతాళం మండల పరిధిలోని హల్వి గ్రామంలో మహంతేశ్వర స్వామి ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. హల్వి గ్రామంలోని కృష్ణవధూత మఠంలో నిర్వహించిన మహంతేశ్వర స్వామి ఆరాధన మహోత్సవంలో మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ,స్వామి వారి మఠం పీఠాధిపతులు ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆదోని జనసేన పార్టీ ఇన్చార్జి మల్లప్ప నాయక్ ,కౌతాళం మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, టి బి ఎల్ ఎల్ సి చైర్మన్ టిప్పు సుల్తాన్, కుంబులురు చిన్న,మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆరాధన మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# చేనేత సొసైటీని ఆప్కో లో విలీనం చేస్తారంటూ రాజకీయాలు చేయడం మానుకోవాలి,



ఎమ్మిగనూరు, ఏప్రిల్, 3 (శ్రీ చక్ర)):-ఎమ్మిగనూరు ను అభివృద్ధి పథంలో నడిపిన పద్మశ్రీ మాచాని సోమప్ప వారసులకు బి.వి.కుటుంబం ఎల్లప్పుడూ తమ మద్దతు ఉంటుందన్నారు. మాచాని సోమనాథ్ మాత్రం పూర్తిగా కాలక్షేపం రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల మద్దతుతోనే బివి కుటుంబం గత 30 ఏళ్ల నుండి రాజకీయం చేస్తున్నారని టిడిపి చేనేత నాయకులు తెలిపారు.ఆప్కోలో వైడబ్ల్యూసిఎస్ సొసైటీని విలీనం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, కేవలం చేనేతలు తయారు చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ కోసమే అని టీడీపీ రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప, టీడీపీ చేనేత నాయకులు మాచాని శివశంకర్, మాచాని మహేష్, దామా నరసింహులు, బండా నర్సప్పలు పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మిగనూరు పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు ఎమ్మిగనూరు చేనేతల సమస్యల గురించి, సొసైటీ గురించి అడిగారని తెలిపారు. ప్రస్తుతం సొసైటీ పరిస్థితి గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లారన్నారు. ప్రభుత్వం దృష్టి సారించి మార్కెటింగ్ కొరకు చర్యలు చేపట్టిందన్నారు. వందల్లో ఉండే సొసైటీ డిపోలు కేవలం 16 కు చేరుకోవడంతో అమ్మడానికి వీలు ఉండకపోవడంతో ఆప్కో ద్వారా అమ్మకాలకు సులభం ఉంటుందని చెప్పారు. వైసీపీతో కొంతమంది జత కట్టి విలీనం పేరును వాడుకుని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి చేనేతలపై గౌరవంతో మున్సిపల్ చైర్మన్ ఇవ్వడంతో ఆ సంప్రదాయం నేటికీ కొనసాగుతుందన్నారు. ఎవరి సొంత ఆస్తులు కాదు ఊరి మంచి శ్రేయస్సు గురించి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆలోచిస్తున్నారని, అభివృద్ధిలో ఆయన ముందు వరుసలో ఉన్నారని తెలిపారు. అభివృద్ధి విషయంలో పద్మశ్రీ6:39 జూఎ, 3/4/2026రి +91 97038 60909: మాచాని సోమప్ప వారసులుగా బీవీ కుటుంబమని వేరే రకంగా ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. ఏ విషయమైనా మొదట చేనేతలను సంప్రదించిన తర్వాతే ముందుకు పోతారని తెలిపారు. జౌళిశాఖకు సొసైటీ అధికారులు 16 అవుట్ లెట్లలో తమ ఉత్పత్తులు సరిపోవడం లేదని వేరే సొసైటీల నుండి కొనుగోలు చేసేందుకు వీలు కల్పించాలని లేఖ రాశారు. ఇతర సొసైటీల నుండి కాకుండా ఆప్కో సంస్థ ద్వారా పరస్పర సహకారంతో వ్యాపారం చేసుకుంటే లాభాలు ఉంటాయని తెలిపారు. ఆప్కో ద్వారా మార్కెటింగ్ మంచిగా ఉంటుందని సర్వసభ్య సమావేశానికి తీసుకొచ్చారు తప్ప ఎవరు కూడా ఈ నిర్ణయం తీసుకోలేదన్నారు. మాచాని సోమనాథ్ చేనేత దూరం అవుతున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కూటమి పార్టీలో ఉన్నామంటూ చెప్పుకునే మీరు అందరి సరిగా ధర్నాకు కూర్చున్నారన్నారు. సోమనాథ కాలక్షేప రాజకీయ మాటలు మాట్లాడడం మంచిది కాదన్నారు. సొసైటీలో మీ తండ్రి వచ్చిన తర్వాత సభ్యుల సంఖ్య తగ్గిందన్నారు. మీ దయ వల్ల బీవీ. మోహన్ రెడ్డి ఎమ్మెల్యే, మంత్రి కాలేదని, ఎమ్మిగనూరులో ఉన్న అన్ని వర్గాల మద్దతుతో 30 ఏళ్ల రాజకీయం చేశారని గుర్తు చేశారు. 1972-74లో మాచాని శివన్న రాయ ఫాబ్రిక్స్ పేరుతో విక్రయ సంఘం ద్వారా అమ్మకాలు జరిపారని, అప్పటిలోనే ఆప్కో చైర్మన్ గా కొనసాగారని గుర్తు చేశారు. పెద్దలు తీసుకున్న చర్య ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తీసుకున్నారని తెలిపారు. విలీనం పేరుతో ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. చేనేతలకు న్యాయం జరగాలంటే ఒక్క టీడీపీ, ఎమ్మెల్యే బీవీతోనే సాధ్యం అవుతుందన్నారు. గతంలో ఎమ్మిగనూరుకు వచ్చిన టెక్స్ టైల్ పార్క్ కడపకు తరలిస్తుంటే మీరు ఎందుకు నోరు విప్పలేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టీడీపీ చేనేత నాయకులు కామర్తి మహేష్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సుషమీంద్ర తీర్థుల జన్మ శతమానోత్సవాలను ప్రారంభించిన పీఠాధిపతులు



మంత్రాలయం, ఏప్రిల్ 3,(శ్రీచక్ర) : శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పూర్వపు పీఠాధిపతి శ్రీ సుషమీంద్ర తీర్థుల జన్మ శతమానోత్సవాలు( వందసంవత్సరాల)అయిన సందర్భంగా ప్రస్తుత శ్రీమఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులుశుక్రవారం యోగీంద్ర కళామంటపంలో జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలనుప్రారంభించారు. జన్మశతమానోత్సవాల వేడుకలు పురస్కరించుకుని ఇక నుంచి సంవత్సరం పాటు జరిగే మత, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల పరంపర మొదలైందని మఠం అధికారులు వెల్లడించారు.

# చలివేంద్రం ప్రారంభించిన డిఎస్పి జె .బాబు ప్రసాద్


కర్నూలు, ఏప్రిల్ 3(శ్రీచక్ర): కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర ప్రజల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం కర్నూల్ డిఎస్పి శ్రీ జె. బాబు ప్రసాద్ ప్రారంభించారు. కర్నూల్ డిఎస్పి మాట్లాడుతూ కర్నూల్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు వేసవికాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు, వాహనదారులకు చల్లని త్రాగునీరు పొందేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజల సేవలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్నారని, వేసవి కాలంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ మఠంలో అన్నదానానికి రూ.2 లక్షల విరాళం

మంత్రాలయం , ఏప్రిల్ 3,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో అన్నదానానికి ఆదోని పట్టణానికి చెందిన మీనప్ప అనే భక్తుడు రూ. 2 లక్షల విరాళంగా ఇచ్చినట్లు శుక్రవారం మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు తెలిపారు. వారికి పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు ఫలమంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

## అనాథలకు సహాయం చేస్తే భగవంతునికి సేవ చేసినట్లే ఆర్డిటి అనాథాశ్రమానికి రూ. 25వేల ఆర్థిక సహాయం: వైసిపినాయకులు జక్కయ్య



మంత్రాలయం మార్చి 3,(శ్రీచక్ర) : రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అనాథ ఆశ్రమానికి రూ. 25 వేల ఆర్థిక సహాయం విరాళంగా అందించినట్లు వైసిపి సీనియర్ నాయకులు బుదూరు బుజ్జిగి జక్కయ్య తెలిపారు. మంత్రాలయం మండలం బూదూరు గ్రామంలో ఆర్డిటి సంస్థ ఏరియా కోఆర్డినేటర్ కృష్ణయ్య,సి.ఓ నరసింహులు లైబ్రరీ అసిస్టెంట్ వీరస్వామిలకు, విరాళం అందజేసినట్టు జక్కయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలకు సహాయం చేస్తే భగవంతునికి సహాయం చేసినట్టేనని అన్నారు. తన శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# ఆరు గ్రామాలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో బాధ్యతలు





. కాజులూరు, ఎప్రిల్ 3 ( శ్రీచక్ర) సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు, కాజులూరు మండల అభివృద్ధి అధికారి జాగరపు రాంబాబు శుక్రవారం మండల పరిధిలో ఆరు గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. మండలానికి చెందిన ఆర్యవటం, గొల్లపాలెం, కాజులూరు, కుయ్యేరు, మంజేరు, పెనుమళ్ళ గ్రామాలకు రాంబాబుని ప్రత్యేక అధికారిగా నియమించారు.ఐదు సంవత్సరాలు పాటు కాజులూరు మండలంలో గ్రామ సర్పంచులుగా పదవి బాధ్యతలు నెరవేర్చిన వారి పదవీకాలం గురువారంతో ముగియడంతో ఎంపీడీవో రాంబాబు ఆయా గ్రామాల్లో శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. దీంతో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన రాంబాబుకి ఆయా గ్రామాల అధికారులతో పాటు కూటమి ప్రభుత్వానికి చెందిన పలువురు శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపిబిజెపి రాష్ట్ర నాయకులు రాజా శ్రీకాంత్



మార్కాపురం ఏప్రిల్ 3 (శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని గడియాస్తంభం కూడలి వద్ద నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి ఓబీసీ రాష్ట్ర నాయకులు రాజా శ్రీకాంత్ మాట్లాడుతూ ఏపీ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత అనేది రైతుల పోరాటానికి దక్కిన అసలైన గౌరవం. గత ఐదేళ్లుగా మూడు రాజధానులు పేరుతో రాష్ట్ర ప్రజలను, భూములు ఇచ్చిన రైతులను తీవ్ర శోభకు గురిచేసిన చీకటి రోజులకు ఇక కాలం చెల్లింది. శ్రీ ప్రియతమా ప్రధాని నరేంద్ర మోడీ గారు సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రాజధానిగా అమరావతిని ఉభయ చట్టసభల్లో ఆమోదించడం జరిగింది. దీనికి ఎంతగానో కృషిచేసిన మోడీ గారి ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు శాసనాల సరోజిని డాక్టర్ కిరణ్, బిజెపి రాష్ట్ర మహిళా నాయకురాలుషేక్ షబానా, జి సతీష్, నాగరాజు, శ్రీను, మరియు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మార్కాపురం.జిల్లా.కలెక్టర్.ను. మర్యాదపూర్వకం గా కలిసి న రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్. డైరెక్టర్ సయ్యద్ సాదిక్



మార్కాపురం ఏప్రిల్ 3 (శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని కలెక్టరేట్ లో మార్కాపురం జిల్లా మొట్టమొదటి గౌరవ కలెక్టర్ శ్రీమతి ఎం విజయ సునిత ని మర్యాద.పూర్వకంగా కలిసిన అమౌంట్ అందజేసి శుభాకాంక్షలు తెలిపిన.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ సయ్యద్ సాదిక్ మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు ఈ ప్రాంత ప్రజల స్వప్నమని. అలాగే 1200 90 కోట్లతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు.పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల జీవన్ మిషన్ ద్వారా మార్కాపురం ప్రజలకు నీటి కష్టాలు తొలుగుతాయని వాటిపై ప్రత్యేక చొరవ చూపాలని ఆమెను కోరారు .ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేరూరి రమేష్ , డి కాశిం యమ్మని శివకృష్ణ, ఎ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## సెంటినరి బాప్టిస్ట్ చర్చ్ నందుప్రపంచమునకు శాంతి సందేశం

మార్కాపురం ఏప్రిల్ 3 (శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని స్థానికసెంటినరి బాప్టిస్ట్ చర్చ్ మార్కాపురం× నందు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. యేసుక్రీస్తు సిలువలో చేసిన ప్రాణ త్యాగం సర్వ మానవాలికి అందించిన ప్రేమ సందేశమని, కరుణ, దయ, క్షమా గుణములకు ప్రతీకలని, యేసుక్రీస్తు చూపిన ప్రేమ ప్రపంచ శాంతికి సూత్రమని క్షమ, కరుణ వంటి గుణాలను అందరూ అలవరచుకొని ప్రపంచం శాంతికి కృషి చేయాలని పాస్టర్ విజయభాస్కర్ రావు గుడ్ ఫ్రైడే సందేశమిచ్చారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సహోదర, సహోదరీలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ను రాష్ట్ర ఎన్నికల సంఘం.నిష్పక్షపాతంగా.వ్యవహరించాలి ఎల్వోలకు.ఓటర్లు.సహకరించాలి. కె ఎం అబ్దుల్ సుభాన్




మార్కాపురం ఏప్రిల్ 3 ( శ్రీ చక్ర)మార్కాపురం మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఎంటెన్సివ్ రివిజన్) ఓటర్ల సమగ్ర నివేదికపై అవగాహన కార్యక్రమాన్ని మార్కాపురం జిల్లా మార్కాపురం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఐఓ అబ్దుల్ సుభాన్ మరియు ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఐఓ అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ అనేది ఎన్నికల సంఘం నిర్వహించే నిరంతర ప్రక్రియ అని అయితే ప్రస్తుతం కులం, మతం, పార్టీల పరంగా విభజించబడిందా అనే విధంగా మారిపోయిందా.. అనేలా.విమర్శలువెల్లువెత్తుతున్నాయని, ఈ ప్రక్రియలో మరణించిన, డబుల్ ఓటర్లను తొలగించి, కొత్తగా చేర్పులు జరుగుతాయని, కానీ ఇప్పుడు కొన్ని వర్గాలను టార్గెట్ చేసుకొని ఎస్ఐఆర్ నిర్వహించడం జరుగుతుందని ఆరోపణలు రావడం దురదృష్టకరమని, కాబట్టి ప్రజలందరూ ఎస్ఐఆర్ యొక్క స్వరూపాన్ని అర్థం చేసుకొని అవగాహన చేసుకుని సంబంధిత బిఎల్ఓ లకు మీ యొక్క గుర్తింపు కార్డులను ఇచ్చి ఓట్లను మ్యాపింగ్ చేసుకోవాలని, ఫారం 7తో ఓట్లను తొలగించే ప్రక్రియ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వాల ఒత్తిడి వలన దేశంలో జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియలో 58 మంది బిఎల్వోలు ఆత్మహత్య చేసుకున్నారని, ఇలాంటి.సంఘటనలుపునరావృతం కాకుండా ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా ఈ ప్రక్రియని నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అలాగే ఎస్ఐఆర్ యొక్క ప్రక్రియ గురించి చాలా విశదీకరంగా వివరించారు. అనంతరం ఎస్ఐఆర్ పై కె ఎం అబ్దుల్ సుభాన్ అనువదించిన చిరు పుస్తకాన్ని ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో యంపీజే కార్యవర్గ సభ్యులు షేక్ సుభాని, జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం మార్కాపురం పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరావాలి, వెల్ఫేర్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ రసూల్, పి వాహెద్ ఖాన్, ముత్తవల్లీలు మీర్జా సఫ్దర్ అలీ బేగ్, షేక్ ముహమ్మద్, షేక్ మాసూమ్, పల్నాటి రెహమాన్, హుస్సేన్ బాషా మరియు అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా రాంబాబు కుటుంబం




మార్కాపురం ఏప్రిల్ 3 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా ప్రజల ఇలావేల్పు..శ్రీలక్ష్మీ.చెన్నకేశవస్వామి వారి బ్రహ్మోస్తవల సందర్భంగా నేడు స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గారు ధర్మపత్నీ దుర్గాకుమారి గారు మరియు వారి తనయుడు అన్నా కృష్ణచైతన్య గారు మరియు తదితరులు పాల్గొన్నారు.


## కరివేమన బ్రాహ్మణ సత్రం. ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైనకోశాధికారిగా గోపాలుని హరిహరావ్..జాయింట్ సెక్రెటరీ కాళంరాజు రామకృష్ణ



మార్కాపురం ఏప్రిల్ 3 ( శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా అఖిల భారతీయ బ్రాహ్మణ కరివేన నిత్యన్నదాన సత్రం శ్రీశైలం మరియు వారణాసి, బృందావనం, నైమిశరణ్యం, షిర్డీ, శ్రీశైలం, మహానంది, భద్రాచలం, యాదగిరి గుట్ట, రామేశ్వరం, అరుణాచలం, అలంపూర్, త్రిపురాంతకం, వేద పాఠశాల కర్నూలు, వృధాశ్రమం విజయవాడ తదితర అనేక పుణ్య ప్రదేశాలు లో సత్రాలు ఏర్పాటు చేసి వసతి, నిరంతర అన్న దాన కార్యక్ర ˇమం నిర్వహిస్తూ వేదం,గోశాల సనాతన ధర్మ కార్యక్రమం లు నిర్వహిస్తూ భారత దేశము లో ప్రఖ్యాతి గాంచిన కరివేన బ్రాహ్మణ సత్రం తిరుపతి లో జరిగిన ఎన్నికలు లో ఏకగ్రీవంగా కోశాధికారి పదవి కి ఎన్నికయిన గోపాలుని హరి హర రావు గార్కి, జాయింట్ సెక్రటరీ గా ఎన్నికయినా కాళంరాజు రామకృష్ణ అగ్ని రిపోర్టర్ పలువురు అభినం దనలు తెలిపినారు షిర్డీ సాయి బాబా మందిరం, మార్కాపురం నందు బ్రాహ్మణ పెద్దలు సత్కరించారు, యన్. జి. ఓ. ప్రెసిడెంట్ బి. వి. ఎస్. శాస్త్రి గ ఉద్యోగ నాయకులు సోమయజుల శాస్త్రి గారు, కలవలపుడి శ్రీనివాస రావు చిప్స్ శ్రీను, గోపాలుని రమేష్ రాష్ట్ర తెలుగు పండిట్ నాయకులు,, మాజీ సైనికుల కార్యదర్శి సాయి, బాబా మందిరం కోశాధికారి జూలశ్రీనిల నాగరాజు గారు,మల్లయ్య తీబిట టబి, సాయిబాబా, కృష్ణ, కేశవ రావు మాజీ శివాలయం చైర్మన్ తదితరులు పాల్గొని వారి సేవలు సత్కరించి సన్మానించారు, తరువాత బాబా మందిరం కమిటీ ప్రెసిడెంట్ పేరం సత్య నారాయణ, వైస్ ప్రెసిడెంట్ రామడుగు గోపి, జాయింట్ సెక్రటరీ చల్లా పవన్, షేక్ ఖరీం, విజయ్, కృష్ణ మోహన్,కమిటీ సభ్యులు వారి సేవలు కొనియాడి సన్మానించ్చినారు. అయోధ్య, అన్నవరం, తిరుమల, కాళేశ్వరం మరికొన్ని పుణ్య ప్రదేశాలు లో సత్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు బ్రాహ్మణులకు భవిష్యత్ లో అనేక సేవలు అందిస్తామని నూతనముగా ఎన్నికయినా గోపాలుని హరిహర రావు కోశాధికారి, కాళంరాజు రామకృష్ణ జాయింట్ సెక్రటరీ గారు తెలిపారు హాజరైనా సభ్యులు కు అభినందనలు తెలియ పరిచ్చినారు

## జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవడమే మనందరి లక్ష్యం 175 నియోజకవర్గాలు యాత్ర చేయడమే అభిలాష

మార్కాపురం ఏప్రిల్ 3 ( శ్రీ చక్ర)మార్కాపురం..వైసిపి.అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి మరల ముఖ్యమంత్రి చేసుకోవడమే తమ అంతిమ లక్ష్యమని వైసిపి అభిమాని అడవికొట్టు రాజు తెలిపారు.. నెల్లూరు జిల్లా,ఉదయగిరి నియోజకవర్గం,జలదంకి మండలం,అన్నవరానికి చెందిన ఇతను తన గ్రామం నుండి చేపట్టిన బైక్ యాత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలు చుట్టుముట్టి సోమవారం న మార్కాపురం నియోజకవర్గానికి చేరింది.ఈ నేపద్యంలో మాజీ ఎమ్మెల్యే, నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు జంకె వెంకటరెడ్డిని కలసి తన లక్ష్యాన్ని వివరించారు..తన లక్ష్యంపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి రాష్ట్రంలోని ప్రజలందరూ తిరిగి మరల జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకొనుటకు కంకణబద్ధులై ఉన్నారని తెలిపారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో చేసిన సంక్షేమం అభివృద్ధి నేటి ప్రభుత్వ హయాంలో లేదని పేర్కొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పై అతను చూపిస్తున్న ప్రేమ వెల కట్టలేనిదని తెలిపారు. అడవి కొట్టు రాజులు పూలమాలతో ఘనంగా సన్మానించారు.మార్కాపురం నియోజక వర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఉ ంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్,పంబీ వెంకటరెడ్డి నల్లబోతుల కొండయ్య, బాజి,సాంబా తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

**రైతుల సమస్యలపై పోరాడాలి**

**నూతన అధ్యక్షులకు సూచించిన డాక్టర్ షేక్ మహబూబ్ వలి**

మార్కాపురం ఏప్రిల్ 3 ( శ్రీ చక్ర)మార్కాపురం.రైతులు.ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి వారి సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం న పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు..ఈ నేపథ్యంలో డాక్టర్ షేక్ మహబూబ్ వలీ మాట్లాడుతూ రైతులు అతివృష్టి,అనావృష్టితో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటూ పంటలను పండిస్తున్నారని, ఆ పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో తీవ్ర నష్టాలను చవి చూస్తున్నారనితెలిపారు.రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉ ందని గుర్తు చేశారు..అనంతరం భారతీయ కిసాన్ యూనియన్ అమర్ టికేత్ ప్రకాశం,మార్కాపురం జిల్లాల అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు.భారతీయ కిసాన్ యూనియన్ అమర్ టికేత్ జాతీయ అధ్యక్షులు మరియు ఉత్తరప్రదేశ్ మాజీ క్యాబినెట్ మంత్రి చౌదరి ఫిదా హుస్సేన్ ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేయడం జరిగిందని తెలిపారు. మార్కాపురం జిల్లా కు డి. చంద్రశేఖర్ రెడ్డి,ప్రకాశం జిల్లా కి షేక్ సుభానిలను నియమిస్తున్నట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైతు సమస్యల కోసం వారి సమస్యలను పరిష్కారానికి పాటువడడానికి సేవా కార్యక్రమాలుచేయాలనుకుంటున్న ప్రతి ఒక్కరికి ఇందులో అవకాశం ఉ ందన్నారు.రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మిగిలిన 26 జిల్లాల జిల్లా అధ్యక్షులకు మరియు పట్టణ, నగర, మరియు గ్రామ అధ్యక్షులుగా నియమించ బడుతున్నదని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా ఎవరైనా భారతీయ కిసాన్ యూనియన్ అమర్ టికేత్ మా సంస్థల చేరి రైతులకు సమస్యల కోసం కృషి చేసే వాళ్లకు మంచి అవకాశం ఉందని వెల్లడించారు.ఏ ప్రాంతంలో నైన రైతులకు సంబంధించి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే రైతు సమస్యల మీద పోరాటం చేయడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని పిలుపునిచ్చారు..

## అమరావతి బిల్లును లోకసభ రాజ్యసభ లో ఆమోదించడం పై హర్షం

**మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాధవస్వామి**

నందవరం, అమరావతి రాజధాని బిల్లు ను లోకసభ,రాజ్యసభ లో బిల్లు ఆమోదించడం పై మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవస్వామి హర్షం వ్యక్తం చేశారు. స్వగృహం లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పడాలంటే రాజధాని అవసరం అని చంద్రబాబు ప్రజా రాజధాని గా అమరావతి ని ఏర్పాటు చేస్తే వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు ముక్కలు ఆట ఆడి రాజధాని నాశనం చేశారని ఏదేవా చేశారు.తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చాక రాజధాని బిల్లు ను లోకసభ, రాజ్యసభ లో బిల్లు ఏమోదించడం పై ఆమోదం పై హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బి.వి.జయ నాగేశ్వర్ రెడ్డి చేనేత కార్మికుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని ఓర్వలేకనే మాజీ ఎంపీ బుట్టా రేణుక అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని విమర్శిస్తూ రూపొందించిననియోజకవర్గ ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి ప్రతిష్టను దెబ్బతీసేలా మాజీ ఎంపీ బుట్టా రేణుక నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు.కేవలం రాజకీయ ఉనికి కోసమే ఆమె చేనేత సొసైటీ అంశాన్ని తెరపైకి తెచ్చి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వారు మండిపడ్డారు.ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి పదవిలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల అభివృద్ధి కోసం,వారికి రావాల్సిన బకాయిలు మరియు కొత్త పథకాల అమలు కోసం నిరంతరం శ్రమిస్తున్నారని నాయకులు గుర్తు చేశారు.ఎమ్మెల్యేకు పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేక, పస లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని బుట్టా రేణుక చూస్తున్నారని వారు విమర్శించారు.సొసైటీ అభివృద్ధి: గతంలో ఎన్నడూ లేని విధంగా చేనేత సొసైటీల బలోపేతానికి ఎమ్మెల్యే కృషి చేస్తుంటే, వాటిపై అసత్యాలు ప్రచారం చేయడం కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.”జయ నాగేశ్వర్ రెడ్డి హయాంలో చేనేత కార్మికులకు జరుగుతున్న మేలు కళ్ళముందే కనిపిస్తోంది. వాస్తవాలు తెలుసుకోకుండా బుట్టా రేణుక మాట్లాడటం ఆమె స్థాయికి తగదు.ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.ఈ కార్యక్రమం మండల సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్, లచ్చప్ప, సొసైటీ డైరెక్టర్ భీమ శేఖర్, మైనార్టీ షరీఫ్ , తిప్పరాజు చేనేత కార్మికులు బుగిడే పొంపయ్య,శంకర్, తిమ్మన్న,చిదిగే కుమార్, శీను, వెంకటేష్, మల్ల,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యుత్తమ రాజధానిగా అమరావతి

**ఇదే నా శపథం**

విజయవాడ, ఏప్రిల్ 3 ఏపీ రాజధాని అమరావతికి పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధత లభించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. పుష్కర కాలం కిందట తాము పునాది వేసిన అమరావతి కల ఇప్పుడు చట్టరూపం దాల్చడం శుభపరిణామమని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపిన ఆయన, పార్లమెంట్లో అన్ని పార్టీలు ఈ బిల్లును సమర్థించినా, ఒక్క వైసీపీ మాత్రమే వ్యతిరేకించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. దేశంలో అన్ని పార్టీలది ఒక దారైతే, వైసీపీది మరో దారి అంటూ ఆ పార్టీ వైఖరిని ఎండగట్టారు.
తాను తెలంగాణ అభివృద్ధికి ఎప్పుడూ వ్యతిరేకం కాదని, నిజానికి సైబరాబాద్, హైటెక్ సిటీల రూపకల్పనతో తెలంగాణ తన బ్రెయిన్ చైల్డ్ అని చంద్రబాబు గుర్తుచేశారు. విభజన సమయంలో రెండు రాష్ట్రాలకు న్యాయం జరగాలని కోరుకున్నానని, కానీ రాజధాని కూడా లేకుండా ఏపీని విడదీయడం అన్యాయమని పేర్కొన్నారు. ఆ క్లిష్ట పరిస్థితుల్లో తన అనుభవంతో పోలవరం ముంపు మండలాలను ఏపీలో విలీనం చేయించానని, అవి కలిపితేనే తాను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తానని పట్టుబట్టి సాధించుకున్నానని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. జగన్ ప్రతిపాదించిన మావిగన్ వంటి వింత పేర్లపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పేరు చెప్పడానికి కూడా నాకు ఇష్టం లేదు అంటూ కౌంటర్ ఇచ్చారు. 2014లోనే 9 నగరాల కలయికతో ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతిని ప్లాన్ చేశామని, కానీ గత పాలకులు కుట్రలతో, నేరాలతో దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. రైతులను రెచ్చగొట్టినా వారు వెనక్కి తగ్గకుండా భూములు ఇచ్చారని, అమరావతి రైతుల త్యాగం వృథా పోదని భరోసా ఇచ్చారు.ఒకప్పుడు హైదరాబాద్ కంటే అమరావతిలోనే భూముల ధరలు ఎక్కువగా ఉండేవని చంద్రబాబు గుర్తుచేశారు.

# కార్పొరేషన్లలో పెరుగుతున్న డివిజన్లు

విశాఖపట్టణం, ఏప్రిల్ 3, ఏపీలోని పలు కార్పొరేషన్లలో భారీగా వార్డులను పెంచుతూ కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఏపీలో అత్యధిక వార్డులు ఉన్న కార్పొరేషన్ గా మహా విశాఖ నగర పాలక సంస్థ జీవీఎంసీ నిలిచింది. అక్కడ 98 నుంచి ఏకంగా 120 దాకా వార్డులు పెరిగాయి. ఆ తరువాత స్థానంలో విజయవాడ కార్పొరేషన్ ఉండబోతోంది. ఇక్కడ 64 వార్డులు ఉండేవి, వాటిని 86 వార్డులుగా పెంచారు. ఇక మూడవ స్థానంలో గుంటూరు కార్పోరేషన్ ఉంది. ఇక్కడ 57 వార్డులు ఉంటే దానికి 76 వార్డులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక ఏపీలో ఉన్న 13 కార్పొరేషన్లలో వరస ప్రకారం చూస్తే పెరిగిన వార్డుల వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరులో 54 వార్డులు ఉంటే అవి కాస్తా 72 వార్డులు అవుతున్నాయి. కర్నూల్ కార్పోరేషన్ కి 52 వార్డులు ఉంట్టే 68 వార్డులుగా పెరుగుతున్నాయి. తిరుపతికి 50 వార్డులు ఉంటే 66 వార్డులుగా మారుతున్నాయి. కడపకు 50 వార్డులు ఉంటే అవి 66కి చేరుకున్నాయి. ఏలూరుకి 50 వార్డులు ఉంటే 62 వార్డులుగా చేశారు. అనంతపురం కార్పోరేషన్ కి 50 వార్డులు ఉంటే 62గా చేశారు. ఒంగోలుకి 50 వార్డులు ఉంటే 62గా, విజయనగరంలో 50 వార్డులు ఉంటే 62గా చేశారు. చిత్తూరు కార్పోరేషన్ కి 50 వార్డులు ఉంటే 60గా మచిలీపట్నానికి 50 వార్డులు ఉంటే 60 గా పెంచారు. చూసుకుంటే మొత్తం పెరిగిన వార్డులు రాష్ట్రవ్యాప్తంగా 197 గా ఉన్నాయి. దీంతో ఎంతో మంది ఆశావహులకు పోటీ చేసేందుకు అవకాశం లభిస్తోంది. కార్పోరేటర్ గా కీలకమైన పదవులలో వారు కూర్చునేందుకు మహత్తరమైన చాన్స్ గా ఇది ఉండబోతోంది. కేవలం కార్పోరేషన్లకే కాదు మునిసిపాలిటీలకు కూడా వార్డులను రాష్ట్రవ్యాప్తంగా పెంచుతున్నారు. దాంతో వందకు పైగా ఉన్న మునిసిపాలిటీలలో కూడా ఈ పెంపు వల్ల అంతకు నాలుగైదింతలు అవకాశాలు పెరుగుతాయని అంటున్నారు మొత్తం మీద చూస్తే కనుక ప్రస్తుతం పట్టణ స్థానిక సంస్థలలో ఇప్పటిదాకా ఉన్న ప్రజా ప్రతినిధులకు తోడుగా మరో ఇరవై నుంచి పాతిక శాతం అదనంగా చేరుతారు అని అంటున్నారు. కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయి. ఎంతో మందిస్థానిక ఎన్నికల్లో పోటీకి తయారుగా ఉన్నారు. ఇపుడు వీరంతా పోటీకి బంగారు అవకాశం లభిస్తోంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల రాజకీయ ఆశావహులలో పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం అవుతోంది.

# చిత్తూరు-తచ్చూరు మధ్య గ్రీన్‌ఫీల్డ్ హైవే

తిరుపతి, ఏప్రిల్ 3,ఏపీలో ఆరు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే రెడీ అయ్యింది.. ఈ మేరకు అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. చిత్తూరు నుంచి తమిళనాడులోని తచ్చూరు వరకు 116 కిలోమీటర్ల హైవే అందుబాటులోకి రానుంది. ఈ హైవే 116 కిలోమీటర్లలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ఏకంగా 95 కిలోమీటర్లు ఉంది. ఈ హైవేను బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేకి అనుసంధానం చేశారు అధికారులు.ఆంధ్రప్రదేశ్‌లో మరో గ్రీన్‌ఫీల్డ్ హైవే అందుబాటులోకి రానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు నుంచి తమిళనాడును కనెక్ట్ చేసే.. చిత్తూరు-తచ్చూరు గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ట్రయల్ రన్ నిర్వహించారు. ఎన్‌హెచ్ఏఐ అధికారులు ఈ హైవేపైకి వాహనాలను అనునమతించారు. ఈ హైవేలో సుమారు 100 కి.మీ వేగంతో వెళితే దాదాపు గంటన్నరలోనే తమిళనాడుకు, పోర్టుకు చేరుకోవచ్చని అధికారులు అంచనా వేశారు. త్వరలోనే ఈ హైవేపైకి వాహనాలను పూరిస్థాయిలో అనుమతించనున్నారు.. టోల్ రుసుము వసూలు చేయనున్నారు. ఈ హైవే మొత్తం 116 కిలోమీటర్లు ఆరు లైన్లుగా ఉంటే.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే 95 కిలో మీటర్లు ఉంది.. మిగిలిన 21 కిలోమీటర్లు తమిళనాడులో ఉంది.చిత్తూరులోని మాపాక్షి దగ్గర ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రారంభమవుతుంది.. ఆ తర్వాత గంగాధర నెల్లూరు, ఎస్ఆర్‌పురం, నగరి మీదుగా కొనసాగుతుంది. అక్కడి నుంచి తమిళనాడులోని ఎంటరై ఊతుకోట్టై వరకు.. మళ్లీ అక్కడి నుంచి కట్టుపల్లి పోర్టు వరకు హైవే ఉంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేను కర్ణాటక నుంచి వచ్చే భారీ వాహనాలు తమిళనాడులోని పోర్టుకు చేరుకునేందుకు వీలుగా నిర్మించారు. ఈ హైవేలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు చిత్తూరు, గంగాధరనెల్లూరు, శ్రీరంగరాజపురం, నగరి దగ్గర మాత్రమే ఉంటాయి.నగరి, ఎస్ఆర్‌పురం, అనుపల్లె, అరతల, నరసింహాపురం, పల్లిపట్టు, ఊతుకోట, కుమారరాజపేట, వీరకావేరిరాజపురం, పొందవాక్కం దగ్గర ఇంటర్ చేంజ్‌లు ఉంటాయి. ఈ హైవే దాదాపుగా పనులన్నీ పూర్తి కావడంతో ట్రయల్ రన్ నిర్వహించారు. త్వరలోనే ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేపైకి వాహనాలను అనుమతించనున్నారు. ఈ గచిత్తూరు- తచ్చూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల్ని 2022లో రూ.4వేల అంచనా వ్యయంతో నాలుగు ప్యాకేజీలుగా విభజించారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేను బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేకి కనెక్ట్ చేశారు. ఈ హైవేతో చెన్నై, బెంగళూరు వెళ్లేవారికి ఊరట దక్కింది.బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే కూడా చిత్తూరు మీదుగా వెళుతోంది. ఇప్పటికే ఈ హైవేలో బెంగళూరు- వి.కోట మధ్య రాకపోకలకు అనుమతించారు. మొగిలి ఘాట్ దగ్గర పనులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ లోపు ఆ పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు.. బైరెడ్డిపల్లె మండలం కమ్మనపల్లె, బంగారుపాళ్యం మండలం మొగిలి, గుడిపాల మండలం రామాపురం దగ్గర ఉన్నాయి.

# పర్ఫెక్ట్ ప్లాన్ తో పవన్...

విజయవాడ, ఏప్రిల్ 3,ట్టడం ఆయన అభిమానులకు గర్వ కారణం. అయితే పవన్ కళ్యాణ్ కేవలం ఆ పదవి ని అలంకరణ కోసం వాడుకోకుండా, తానూ బాధ్యత చేపట్టిన శాఖలకు నూటికి నూరు శాతం న్యాయం చేస్తున్నాడు. ముఖ్యంగా ఆయన ఆద్వర్యం లో నడుస్తున్న పంచాయితీ రాజ్ శాఖ దేశం లోనే నెంబర్ 1 స్థానం లో నిల్చింది. వైసీపీ పార్టీ ప్రభుత్వ హయాం లో 24 వ స్థానం లో ఉన్న ఈ శాఖ, ఇప్పుడు మొదటి స్థానానికి చేరుకుందంటే పవన్ కళ్యాణ్ పని తీరు ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. గ్రామా సభలు ఏర్పాటు చేసి, గ్రామాల్లోని ప్రజలు చేత వాళ్లకు అవసరమయ్యే పనులన్నీ కలెక్టర్ల దృష్టికి చేర్చి, పల్లె పండుగ పేరుతో రెండు విడతల్లో పవన్ కళ్యాణ్ ఈ స్థాయి ఫలితాలను అందుకున్నాడు.అభిమానులు ఎంతసేపు సినిమా ఫ్యాన్ వార్స్ లో దూరి రికార్డ్స్ కోసం కొట్లాడుకోవడం కాకుండా, ఇలాంటి విషయాలను జనాల్లోకి తీసుకెళ్తే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఇమేజ్ ఎక్కడికో వెళ్తుంది అంటూ సోషల్ మీడియా లో రాజకీయ విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యం లో ప్రతీ ఏడాది దీనదయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సేతత్ వికాస్ జాతీయ సంస్థ గ్రామీణాభివృద్ధి, నీటి సంరక్షణ , పారిశుద్యం విభాగాల్లో పురస్కారాలను అందిస్తూ ఉంటుంది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే పంచాయితీ రాజ్ శాఖ లో అవార్డులు అందుకుంది. ఇప్పుడు వరుసగా రెండవసారి కూడా అవార్డులను అందుకోవడం విశేషం. ఈ సంవత్సరం అయితే పంచాయితీ రాజ్ శాఖ ఏకంగా 5 విభాగాల్లో అత్యుత్తమ ర్యాంక్ అందుకుంది.

# అమరావతిలో లెక్క తప్పిన వైసీపీ




విజయవాడ, ఏప్రిల్ 3, ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై వారం రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. దీనిపై కూటమి పార్టీలు చాలా దూకుడుగా రాజకీయంగా ఎత్తులు వేస్తూ గేమ్‌లో పైచేయి సాధించాయి. కానీ ఈ విషయంలో వైసీపీ మాత్రం మరోసారి సెల్ఫ్‌గోల్స్‌తో మరోసారి అబాసుపాలైంది. అమరావతి అనే ఎమోషన్‌ను క్యారీ చేయడంలో కూటమి పార్టీలు ముఖ్యంగా టీడీపీ విజయవంతం అయిందని చెప్పవచ్చు. ఈ విషయంలో విధానం అంటూ లేకుండా వైసీపీ తీవ్రంగా విమర్శలు పాలైంది. ఈ బిల్లు పార్లమెంట్‌లో చర్చకు వచ్చే సందర్భంలో కూడా తన వాదనను బలంగా చెప్పలేకపోయింది. అన్ని పార్టీలు ముక్తకంఠంతో అమరావతికి జై కొడితే ఒక్క వైసీపీ మాత్రమే తన స్టాండ్ ఏంటో చెప్పలేక చతికిలపడింది. అమరావతి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ జరుగుతున్న టైంలో శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేదీ మాట్లాడుతూ, టీడీపీ లీడర్లంతా గ్యాలరీల్లో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి నారా లోకేష్‌తోపాటు లోక్‌సభ ఎంపీలంతా కూడా అక్కడ కూర్చొని చర్చ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇది చూడటానికి సాధారణ విషయమే కావచ్చు కానీ, ప్రియాంక చతుర్వేదీ మాట్లాడుతూ అమరావతిపై వారికి ఉన్న ఎమోషన్ ఎలాంటిదో అంటూ కితాబు ఇచ్చారు. దీని అక్కడ ఉన్న వారంతా చప్పట్లు కొడుతూ స్వాగతించారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత అందరూ లేచి సభకు నమస్కరించారు. హర్షధ్వానాలు చేశారు. అక్కడి వారంతా జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. ఈ మొత్తం ఎపిసోడ్‌లో అమరావతి అనే ఎమోషన్‌ను పార్లమెంట్‌లో క్యారీ చేయడంలో కూటమి పార్టీలు, ముఖ్యంగా టీడీపీ విజయవంతం అయ్యింది. అందుకే అన్ని పార్టీలు బిల్లుకు మద్దతు ఇచ్చారు. ఎన్డీఏ, ఇండి కూటమి పార్టీలు అన్నీ జై అమరావతి అని నినదించాయి. ఇంతటి కీలకమైన ఘట్టంలో వైసీపీ పాత్ర లేకుండా పోయింది. దీనికి ఆ పార్టీ కన్ఫ్యూజన్ స్టాండే కారణం. సందర్భానుసారం స్టాండ్ మారుస్తూ అటు పార్టీ క్యాడర్‌ను, ఇటు ప్రజలను డైలమాలో పడేసింది. అసలు అమరావతిని వ్యతిరేకిస్తున్నారో చెప్పలేదు. సమర్థిన్నారో చెప్పడం లేదు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఎత్తున్న మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామనే విషయంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. ఇప్పుడు కొత్తగా మావిగన్ అంటూ సరికొత్త పల్లవి అందుకుంది. రోజుల వ్యవధిలోనే రకరకాల రంగులు మార్చి అటు సభల్లో ఇటు ప్రజల్లో చులకనైంది. తెలంగాణ ఏర్పాటుకు టీడీపీ వ్యతిరేకమా అనుకూలమా అంటే పార్టీ అధిష్ఠానం నాడు రక్కున సమాధానం చెప్పలేని పరిస్థితి. 2009లో తెలంగాణకు జై కొట్టిన తర్వాత మళ్లీ ప్లేట్ మార్చింది. ఇక్కడ ఆంధ్రప్రాంతంలో జై సమైక్యాంధ్ర నినాదం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కోవాలని కోరడం, చంద్రబాబు రెండు కళ్ల సిద్ధాంతం ఇలా భిన్నమైన స్టాండ్‌తో జనాలను కన్ఫ్యూజ్ చేసింది. అదే తర్వాత తెలంగాణ పార్టీ తుడిచిపెట్టుకుపోవడానికి ఒక కారణం అయ్యింది. అయితే చివరకు క్లైమాక్స్‌లో మాత్రం తెలంగాణకు అనుకూలంగా లెటర్ ఇచ్చి తెలంగాణకు జై కొట్టినా ప్రయోజనం లేకపోయింది. ఆ పార్టీపై ప్రజలకు అనుమానం అలానే ఉండిపోయింది. ఇప్పుడు వైసీపీ అదే స్థితిలో ఉంది. 2019కు ముందు అమరావతికి జగన్‌తోపాటు పార్టీ నేతలంతా జై కొట్టారు. అధికారంలోకి వస్తే టీడీపీ చేసిన దానికంటే ఎక్కువ చేస్తామనీ హామీలు ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లేట్ ఫిరాయించింది. మూడు రాజధానులు అంటూ సరికొత్త మ్యూజిక్ స్టార్ట్ చేసింది. అంతే రాజధాని ప్రాంత రైతులంతా రోడ్లపైకి వచ్చారు. అధికారంలో ఉన్న వైసీపీ నాడు వారికి పోటీగా మూడు రాజధానులు కావాలనే వాదనలో అమరావతిలోనే ప్రత్యేక ధర్నా శిబిరాన్ని ఏర్పాటు చేసింది. కనీసం అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలేంటీ, మూడు రాజధానుల విధానం ఎందుకు ఎంచుకున్నామో అనే విషయాన్ని వివరించే ప్రయత్నం చేయలేదు. ఉక్కుపాదం మోపి ఉద్యాన్ని అణచివేయాలని చూశారు. వారిపై తీవ్రమైన విమర్శలు చేశారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. ఇలా చేసి వారిపై సానుభూతి వచ్చేలా చేశారు. అప్పటి వరకు రాజధాని రైతులు గురించి పెద్దగా పెట్టించుకోని వారంతా కూడా తెలుసుకోవడం మొదలు పెట్టారు. డబ్బులు తీసుకోకుండా ప్రభుత్వంపై నమ్మకం భూములు ఇచ్చిన రైతుల పట్ల ప్రభుత్వం ఇలా ప్రవర్తిస్తుందా అనేలా వైసీపీ చేసింది. దీంతో అప్పటి వరకు లేని ఒక ఎమోషన్ కనెక్షన్ వారితో ఏర్పడింది. వీటికి తోడు వైసీపీ ఎత్తుకున్న మూడు రాజధానులను ముందుకు తీసుకెళ్లేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వైజాగ్‌లో రుషి కొండను బద్దలు కొట్టి కట్టుకున్న ప్యాలెస్ కూడా నెగెటివ్ భావన వచ్చింది. 2024 ఎన్నికల్లో మూడు రాజధానులను ప్రజలు తిరస్కరించారనే విషయాన్ని కూడా వైసీపీ అంగీకరించడం లేదు. అలాగనే మూడు రాజధానులకు ఇప్పటికీ కట్టుబడే ఉన్నామని చెప్పడానికి కూడా ముందుకు రావడం లేదు. ఎన్నికల వరకు మూడు రాజధానులు అంటూ ప్రచారం చేసిన ఆ పార్టీ తర్వాత సైలెంట్ అయిపోయింది. అమరావతిలో అభివృద్ధి జరగడం లేదని సన్నాయి నొక్కులు నొక్కడం మొదలు పెట్టింది. ఇప్పుడు తేల్చుకోవాల్సిన వచ్చిన సందర్భంలో కూడా అసెంబ్లీకి వెళ్లకుండా, పార్లమెంట్‌లో వాదన గట్టిగా వినిపించకుండా తేలిపోయింది.అమరావతికి అనుకూలంగా ఉన్నామంటూనే బిల్లును వ్యతిరేకిస్తున్నామని అటూఇటూ కాని స్టేట్మెంట్‌తో అబాసుపాలైంది. లోక్‌సభలో, రాజ్యసభలో రెండింటిలో అన్ని పార్టీలు అమరావతి వర్థిల్లాలంటూ దీవిస్తుంటే వైసీపీ మాత్రం శాపనార్థాలు పెట్టి బయటకు వచ్చేసింది. అన్నింటికి తోడు జగన్ చేసిన మావిగన్ కూడా తీవ్ర విమర్శలకు ట్రోలింగ్‌కు గురైంది. చంద్రబాబు విమర్శించినట్టు అమరావతి అనడం కూడా జగన్‌కు ఇష్టం లేదని అందుకే పూటకో నినాదం చేస్తున్నారని అన్నట్టుగానే వారి తీరు ఉంది. ఇలా అడుగడుగునా తప్పుల మీద తప్పులు చేస్తూ అమరావతి ప్రాంతానికే కాకుండా ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాలకు వైసీపీ దూరంగా జరిగిపోయింది. అందుకు భిన్నంగా టీడీపీ. అమరావతి రాగం ఎత్తుకున్నప్పటి నుంచి వారి పార్టీ లీడర్లంతా ఒకటే మాటపై ఉన్నారు. జగన్ మూడు రాజధానుల ఎత్తుగడను కూడా లెక్క చేయకుండా అన్ని ప్రాంతాల్లో ఒకే నినాదం ఉండేలా చూసుకున్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో రాజధానికి పైస ఆశించకుండా రైతులు భూములు ఇచ్చిన విషయాన్ని ప్రపంచం దృష్టికి తీసుకెళ్లారు. తాత్కాలికంగా అని చెప్పి కొన్ని బిల్డింగ్స్ ఏర్పాటు చేశారు. దీనికి తోడు టీడీపీ నేతలు ఎవరూ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రయత్నించ లేదు. విజిటింగ్ లీడర్స్ అంటూ విమర్శలు ఎదురైనా వాటిని తట్టుకొని నిలబడ్డారు. అక్కడ వైజాగ్‌లో జగన్ తన కోసం ప్యాలెస్ రెడీ చేసుకోవడం, ఇక్కడ చంద్రబాబు తనకంటూ ఇంటిని నిర్మించుకోకపోవడం కూడా కలిసి వచ్చింది. సంక్షోభంలోనే అవకాశాలు వెతుక్కునే చంద్రబాబు అమరావతి రైతుల ఉద్యమం, నాటి ప్రభుత్వం వారిని చిత్రవధ చేసిన పరిణామాలను తనకు రాజధానికి అనుకూలంగా ప్రజలను ఏకం చేయడానికి చేసుకున్నారు.అమరావతి రైతులను టీడీపీ వదిలేస్తుందని ప్రచారం చేసిన వైసీపీ అక్కడి రైతులను పట్టించుకోకుండా తప్పుల మీద తప్పులు చేసింది. రైతులను పట్టించుకోదని విమర్శలు ఎదుర్కొన్న టీడీపీ మాత్రం వారిని నమ్ముకొని, ఉద్యమాలు చేసి సెంటిమెంట్‌ను రాజేసి రాష్ట్ర ప్రజలందరితో జై అమరావతి అనేలా చేసింది. రాష్ట్ర ప్రజలతోనే యావత్ దేశ ప్రజలతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మాత్రమే అని నినదించేలా చేసింది. అమరావతి నినాదాన్ని పట్టుకొని టీడీపీ వంద మెట్లు పైకి ఎగబాగితే, పూటకో నినాదంతో వైసీపీ మరింత కిందికి జారిపోయింది.

# రాంగ్ ట్రాక్ లో తమ్ముళ్లు..

## దారికి తెచ్చే పనిలో సీఎం

గుంటూరు, ఏప్రిల్ 3, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఎమ్మెల్యేలు, అధికారుల మధ్య సమన్వయం కుదరడం లేదన్న విమర్శలు పెరిగిపోతున్నాయి. తాము చెప్పిన పనులు జరగడం లేదని, అధికారుల నుండి సరైన గౌరవం దక్కడం లేదని అధికార పార్టీ ఎమ్మెల్యేలు బహిరంగంగానే అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. తాజాగా పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఏకంగా పది గంటల పాటు ధర్నాకు దిగడం, గదిలో బంధించుకుని నిరసన తెలపడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. తాము సిఫార్సు చేసిన వారికే పోస్టింగ్ ఇవ్వాలన్న పట్టుదల, అధికారులపై ఒత్తిడి తేవడం వంటి పరిణామాలు ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని పార్టీ అధిష్టానం భావిస్తోంది.ఎమ్మెల్యేల ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఈ ఉద్రేకాలకు అడ్డుకట్ట వేసేందుకు సరికొత్త వ్యూహాన్ని తెరపైకి తెచ్చారు. ఎమ్మెల్యేలందరూ తమ భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలని, నిరంతరం ఒత్తిడికి గురవుతున్న వారు మెడిటేషన్ చేయాలని ఆయన సూచించారు. గతంలో కూడా చంద్రబాబు తన కేబినెట్ సహచరులకు, అధికారులకు ఈషా ఫౌండేషన్ వంటి ఆధ్యాత్మిక సంస్థల ద్వారా యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను నిర్వహించిన అనుభవం ఉంది. ఇప్పుడు మళ్ళీ అదే పద్ధతిలో ఎమ్మెల్యేల మనసులను ప్రశాంతం చేయాలని, వారు ప్రజల మధ్య సంయమనంతో ఉండేలా చేయాలని బాబు భావిస్తున్నారు.చాలామంది ఎమ్మెల్యేలు తాము గెలిచిన నియోజకవర్గాలకు మేమే కింగులం అనే భావనలో ఉండటం వల్లే ఇలాంటి ఘర్షణలు తలెత్తుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికారులపై హుకుం జారీ చేయడం, వారి గౌరవానికి భంగం కలిగించడం ద్వారా పనులు జరగవని, అది కేవలం అరాచకానికి దారితీస్తుందని చంద్రబాబు హెచ్చరిస్తున్నారు. పెన్షన్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాల్లో కూడా ఆయన ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అధికారం అంటే బాధ్యత అని, అది అహంకారానికి వేదిక కాకూడదని హితవు పలికారు. ధ్యానం ద్వారా ఎమ్మెల్యేలలో ఉన్న ఆ అహంకారాన్ని తొలగించి, వారిని సేవా మార్గంలోకి మళ్లించడమే బాబు లక్ష్యంగా కనిపిస్తోంది.చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, పోలీస్ స్టేషన్లు, ఎస్పీ కార్యాలయాల ముందు ధర్నాలు చేయడం వంటి చర్యలు గత ప్రభుత్వం చేసిన తప్పులను గుర్తు చేస్తున్నాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఈసారి కేవలం హెచ్చరికలతోనే సరిపెట్టకుండా, ఎమ్మెల్యేల పనితీరుపై నిఘా పెట్టడమే కాకుండా వారికి మానసిక వికాస తరగతులు నిర్వహించాలని ఆలోచిస్తున్నారు. ఒకవేళ ధ్యానం, యోగా వంటి శిక్షణల తర్వాత కూడా ఎమ్మెల్యేల తీరు మారకపోతే, కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని ఆయన స్పష్టమైన సంకేతాలు పంపారు.ప్రస్తుత రాజకీయాల్లో కేవలం గెలిస్తే సరిపోదు, ప్రజల ముందు ఎలా ప్రవర్తిస్తున్నామనేది కూడా ముఖ్యమని చంద్రబాబు నమ్ముతారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేలందరికీ ప్రొఫెషనల్ ట్రైనర్లతో వర్క్‌షాప్‌లు నిర్వహించే అవకాశం ఉంది. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కంటే కూడా నాయకుల ప్రవర్తనే ఎన్నికల్లో కీలకం కానుందని, అందుకే ఎమ్మెల్యేలు తమ బాడీ లాంగ్వేజ్ ను మార్చుకుని, అధికారులతో కలిసి పనిచేయాలని అధిష్ఠానం నిర్దేశించింది. ఈ మెడిటేషన్ మంత్రం ఎంతవరకు ఎమ్మెల్యేలలో మార్పు తెస్తుందో వేచి చూడాలి.



# తమ్ముళ్లలో అసంతృప్తి

నెల్లూరు, ఏప్రిల్ 3, కూటమి ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు అయిపోతుంది. పవర్‌లోకి వచ్చాం సరే..పదవుల మాటేమిటని తెలుగు తమ్ముళ్లు ఎదురు చూస్తూనే ఉన్నారు. నామినేటెడ్ పోస్ట్ అయినా, పార్టీ పదవి అయినా..పార్టీ కోసం పనిచేసిన వారికే ఇవ్వాలంటున్నారు. అయితే ఎన్నికలకు ముందు..ఆ తర్వాత వైసీపీతో సహా వివిధ పార్టీల నుంచి వచ్చి టీడీపీలో చేరిన లీడర్లకు..పదవులు దక్కుతుండటం..తెలుగు తమ్ముళ్లకు ఏ మాత్రం మింగుడు పడటం లేదట. అసలే కూటమి పొత్తులో భాగంగా షేరింగ్‌లో పదవులు దక్కడం లేదన్న ఫీలింగ్‌లో ఉంటే..వలస నేతలను పెద్దపీట వేస్తుండటంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట.తెలుగు భాషా పాఠాలుమరీ ముఖ్యంగా వైసీపీ లీడర్లకు పదవులు కట్టబెట్టడాన్ని ఏ మాత్రం జీర్ణించుకోలేక ..అధిష్టానంకు ఫిర్యాదులు చేస్తున్నారట. జంపింగ్‌లను నమ్మి పదవులు కట్టబెడితే పార్టీని ముంచేస్తారని చెబుతున్నారట. దీంతో పార్టీ, లోకల్‌గా నామినేటెడ్ పదవుల భర్తీలో టీడీపీ హైకమాండ్ ఒత్తిళ్లు ఫేస్ చేయాల్సి వస్తోందట. ఓవైపు సీనియర్లు..ఇంకోవైపు క్యాస్ట్ ఈక్వేషన్స్, మరోవైపు పార్టీ కోసం కష్టపడ్డోళ్లు, పార్టీని నమ్ముకుని వచ్చిన నేతలు ..ఇలా అందరికి పదవులు ఇవ్వడం ఇబ్బందిగానే ఉందట.టీడీపీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో..ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఉన్న అసంతృప్తి బయటపడిందని అంటున్నారు. ఎన్నికల తర్వాత వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన వారికి కీలక పదవులు ఇవ్వడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారట సైకిల్ పార్టీ నేతలు. పార్టీలో సంస్థాగతంగా పదిహేను ఏళ్ల నుంచి సేవ చేస్తున్నామని..ఆస్తులను అమ్ముకుని కూడా పార్టీ కోసం ఖర్చు చేసిన నాయకులు ఉన్నారని, అలాంటి వారికి పదవులు ఇవ్వాలని సూచించారట. క్షేత్రస్థాయిలో పార్టీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు వంటి పదవులను వైసీపీ నుంచి వచ్చిన కొందరికి ఎమ్మెల్యేలు సిఫారసు చేయటంపై అసంతృప్తి వ్యక్తం చేశారట. తమ ఎమోషన్స్‌కు విలువ ఇవ్వకుండా పదవులు ఇచ్చేస్తే ఎలా అని క్వశ్చన్ చేసినట్లు తెలుస్తోంది.ఒకటి రెండు చోట్ల నుంచి పార్టీకి ఫిర్యాదులు కూడా అందాయట. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులకు పార్టీపై ప్రేమ ఉంటుందా? లేక పదవులపైనే ప్రేమ ఉంటుందో అధిష్టానం ఆలోచించుకోవాలని కూడా సూచనలు చేశారట. పార్టీని నమ్ముకుని పార్టీ కోసం త్యాగాలు చేసిన వారికి పదవులు ఇవ్వాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారట. అయితే ఎమ్మెల్యేల సిఫారసులకే పార్టీ అధిష్టానం ప్రాధాన్యం ఇవ్వడంతో సమస్య వచ్చి పడిందంటున్నారు. ఈ క్రమంలోనే కొన్ని పొరపాట్లు జరిగాయని అటు చంద్రబాబు, ఇటు లోకేశ్ అలర్ట్ అయినట్లు టాక్ నడుస్తోంది.ఇక నుంచి అలా జరగదు. మాది భరోసా అంటూ లీడర్లకు భరోసా ఇచ్చారట చంద్రబాబు, లోకేశ్. పార్టీ కోసం పని చేసేవాళ్లకే పదవులు ఇస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వాళ్లకే ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు టీడీపీ అధినేత. కార్యకర్తలను దూరం పెట్టే నేతలను తాను దూరం పెడతానని తేల్చి చెప్పడం వెనుక కారణం అదేనంటున్నారు. కష్టపడే కార్యకర్తలను, నేతలను గుర్తించే బాధ్యత లోకేశ్‌దేనని చెప్పారు. ఇక వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చే వలసదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని లోకేశ్ హెచ్చరించడం కూడా ఇందులో భాగమేనంటున్నారు. క్యాడర్, లీడర్లే టీడీపీ భవిష్యత్ నాయకులన్న లోకేశ్..గ్రామ స్థాయి నాయకుడు బాగా పనిచేస్తే పొలిట్ బ్యూరోలో కూర్చోబెడుతామంటున్నారు. రాబోయే పొలిట్ బ్యూరోలో మీరు ఆ మార్పును చూడబోతున్నారని కూడా చెబుతున్నారు.మొత్తం మీద లీడర్ల నుంచి వచ్చిన సజీషన్స్‌ను విన్నాకే..వలస నేతలు..

# మట్టి కుండ నీళ్లతో ప్రయోజనాలు తెలిస్తే, ఫ్రిజ్ పక్కన పెట్టేస్తారు..!!




వేసవిలో ఎండలు పెరుగుతున్నాయి. శరీరానికి నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. శరీరం ఎట్టి పరిస్థితుల్లోనూ డీహైడ్రేట్ కాకుండా కాపాడుకోవాలి. గతంలో మట్టి కుండలలో నీటిని నిల్వ చేసుకు నేవారు. వేసవిలో వేడిని తగ్గించడానికి మట్టి కుండ నీరు ఎక్కువగా తాగేవారు. కానీ, ఇప్పుడు చల్ల దనం కోసం ఎక్కువ మంది ఫ్రిజ్ కు ప్రాధాన్యత ఇస్తారు. దీని వలన కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవని చెబుతున్నారు. అయితే, మట్టి కుండలోని నీటిని వేసవిలో తీసుకోవటం ద్వారా ఎన్నో ఆరోగ్య పరమైన ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మట్టి కుండలో నిల్వ ఉంచిన నీరు సహజమైన చల్లదనాన్ని, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనా లను అందిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం, శరీర జూఊ స్థాయిలను సమతుల్యం చేయడం, సహజంగా మలినాలను తొలగించడం ద్వారా మెటబాలిజంను పెంచుతుంది. మట్టి కుండలో నీటిని పోయడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడుతుంది. కుండకు ఉన్న పోరస్ స్వభావం నీటి నుండి మలినాలను ఫిల్టర్ చేసి, నీటిని శుభ్రం చేయడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా హానికరమైన బ్యాక్టీరియాను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. చాలా మందికి బాగా చల్లటి పదార్థాలు తిన్నా, ఫ్రిజ్‌లో నిల్వ చేసిన నీళ్లు తాగినా జలుబు చేస్తుంది. అదే మట్టి కుండలో నిల్వ చేసిన నీటిని తాగితే వారికి జలుబు రాదు. మట్టి ఎన్నో ఖనిజ లవణాల మిశ్రమం. అందులో ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ ఎనర్జీ దాగుంటుంది. ఈ సద్గుణాలన్నీ ఆ నీటిలోకి చేరతాయి. ఆ నీటిని తాగడం వల్ల వేసవిలో మనం కోల్పోయిన శక్తిని తిరిగి పొందడంతో పాటు శరీరం డీహైడ్రేట్ కాకుండా జాగ్రత్తపడచ్చు. ఈ నీళ్లు శరీరంలోని గ్లూకోజ్ స్థాయుల్ని అదుపులో ఉంచి వడదెబ్బ నుంచి మనల్ని కాపాడతాయి.మరిన్ని కనుగొనండి ఆరోగ్య ఉత్పత్తులు తెలుగు పుస్తకాలు సైన్స్ టెక్నాలజీ ఉద్యోగ మార్గదర్శకత్వం వీడియో కంటెంట్ కుండ నీటితో వేసవిలో ఎన్నో ప్రయోజనాలు దీంతో పాటుగా జీర్ణ వ్యవస్థ బలంగా మారి, వేసవిలో తరచూ వచ్చే అనారోగ్య సమస్యలు రాకుండా శరీరాన్ని రక్షిస్తుంది. చల్లటి నీటి కోసం ఫ్రిజ్, వాటర్ ఫ్యూరిఫైర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల్లో నీటిని నిల్వ చేసుకుని తాగడం కంటే మట్టి కుండలో నీరు సహజంగా చల్లబడి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కాగా.. ఫ్రిజ్ నీరు తాగడం సాధారణంగా సురక్షితమే అయినా, అతిగా తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ఇది జీర్ణక్రియను మందగించడం, గొంతు సమస్యలు, జలుబు, శరీర ఉష్ణోగ్రతలో అకస్మాత్తుగా మార్పులు తీసుకురావడం వంటి సమస్యలకు దారితీయవచ్చు. కాగా, బయట ఎండలో నుండి వచ్చిన వెంటనే ఫ్రిజ్ నీరు తాగకపోవడం మంచిదని నిపుణులు సూచన చేస్తున్నారు. చల్లటి నీటి కోసం ఫ్రిజ్, వాటర్ ఫ్యూరిఫైర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల్లో నీటిని నిల్వ చేసుకుని తాగడం కంటే మట్టి కుండలో నీరు సహజంగా చల్లబడి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మొత్తానికి, వేసవిలో ఫ్రిజ్ నీరు కంటే మట్టి కుండలో నిల్వ చేసిన నీరు ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# షుగరు బాధితులు వేసవిలో ఎలాంటి స్నాక్స్ తినాలి..!!



ప్రస్తుత కాలంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోంది. వృద్ధులే కాదు యువత కూడా డయాబెటిస్ బారిన పడుతున్నారు. డయాబెటిక్ రోగులు వేసవి కాలంలో ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిపుణులు సూచిస్తున్నారు. తమ ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవడానికి కొంతమంది తేలికపాటి ఆహారం లేదా ద్రవ ఆహారాన్ని తీసుకుంటారు. ఎండలు మండిపోతున్న నేపథ్యంలో షుగర్ పేషెంట్లు ఎండాకాలంలో ఎలాంటి స్నాక్స్ తీసుకోవాలో నిపుణులు సూచిస్తున్నారు. షుగర్ వయసుతో సంబంధం లేకుండా ప్రస్తుత కాలంలో సర్వసాధరమైన వ్యాధిగా మారింది. ఒక్ కసారి డయాబెటిస్ బారిన పడితే దాని నుంచి పూర్తిగా బయటపడటం అసాధ్యం. ప్రత్యేకమైన ఆహారపు అలవాట్లు , వ్యాయామం లాంటి జాగ్రత్తలతో వ్యాధిని అదుపులో పెట్టుకోవడం ఒక్కటే మార్గం. స్నాక్స్ విషయంలోనూ తినాల్సినవి, తినకూడనివి తెలుసుకుని తగిన జాగ్రత్తలు పాటించాలి. షుగర్ పేషెంట్లు వేసవిలో సులువుగా జీర్ణమయ్యే స్నాక్స్ తీసుకోవడం మంచిది. మొలకెత్తిన గింజలతో పెరుగును కలిపి సలాడ్ చేసుకొని తినడంవల్ల తేలికగా జీర్ణమవుతుంది. ఎందుకంటే మొలకెత్తిన గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. పెసరపప్పు కూడా షుగర్ పేషెంట్లకు వేసవిలో మంచి ఆహారం. ఎందుకంటే పెసర పప్పులో ప్రోటీన్‌లు, ఫైబర్, యాంటీ యాక్సిడెంట్‌లు అధికంగా ఉంటాయి. మరిన్ని కనుగొనండి తెలుగు పుస్తకాలు సినిమా టిక్కెట్లు లైఫ్ స్టైల్ అంతర్జాతీయ వార్తలు రాజూనీతీబిబ బ్రేకింగ్ న్యూస్ క్రీడా వస్తువులు వేసవిలో జాగ్రత్తలు అవసరం అందుకే పెసరపప్పు తినడంవల్ల డయాబెటిస్‌తోపాటు కడుపులో మంట కూడా తగ్గుతుంది. పెసరపప్పుతో పెరుగును కలుపుకుని పలు వెరైటీల్లో స్నాక్స్ చేసుకుని తినొచ్చు.ఈ స్నాక్స్‌తోపాటు నిమ్మరసం, సల్ల, బత్తాయి పండ్లు, పుచ్చపండ్లు లాంటి నీరు ఎక్కువగా పండ్లను, పానీయాలను తరచూ తీసుకుంటే శరీరంగా కూల్ ఉండి, ఒంట్లో చక్కెర స్థాయిలో హెచ్చుతగ్గులకు లోనుకాకుం డా అదుపులో ఉంటాయి. దోసకాయ ముక్కలను సలాడ్‌గా తీసుకోవడంవల్ల వేసవిలో వేడిగా ఉన్న శరీరం చల్లబడుతుంది. అలాగే దాహం కూడా తీరుతుంది. ఎందుకంటే దోసలో అధిక శాతం నీరే ఉంటుంది. అంతేగాక పోషకాలు కూడా మెండుగా ఉంటాయి. పిండి పదార్థాలు, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇలా డయాబెటిక్ బాధితులు ప్రతీ రోజూ తమ డైట్ ను వేసవిలో ప్లాన్ చేసుకోవటం ద్వారా ఎండ తీవ్రత నుంచి బయట పడటంతో పాటుగా అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండే అవకాశం ఉంటుంది.

# నోట్లో వేసుకోగానే కరిగిపోయేలా "క్యారెట్ హల్వా" ఎలా చేయాలంటే..?



క్యారెట్ హల్వా అంటేనే ఒక తియ్యని అనుభూతి. దీనిని ఉత్తర భారతదేశంలో 'గజర్ కా హల్వా' అని పిలుస్తారు. పండుగలు, శుభకార్యాలు లేదా చలికాలం వచ్చిందంటే చాలు.. వేడివేడి క్యారెట్ హల్వా ఇచ్చే ఆనందమే వేరు. తక్కువ పదార్థాలతో ఇంట్లోనే చాలా రుచిగా దీనిని తయారు చేసుకోవచ్చు. సరైన పద్ధతిలో చేస్తే రెస్టారెంట్ టేస్ట్ కూడా వస్తుంది. వేడి క్యారెట్ హల్వా పక్కన ఒక స్కూప్ వెనీలా ఐస్‌క్రీమ్ వేసుకుని తింటే, ఆ కాంబినేషన్ అదిరిపోతుంది సాధారణంగా స్వీట్లు ఆరోగ్యానికి అంత మంచివి కాదని అంటారు, కానీ క్యారెట్ హల్వాలో క్యారెట్ ఉండటం వల్ల విటమిన్–ం, బీటా కెరోటిన్ మరియు ఫైబర్ లభిస్తాయి. నెయ్యి, డ్రై ఫ్రూట్స్ (జీడిపప్పు, బాదం, కిస్మిస్) దీనికి పోషక విలువలను ఇస్తాయి. కాగా నెయ్యి ఎంత బాగా వేస్తే, హల్వా అంత కమ్మగా ఉంటుంది. అలానే క్యారెట్‌ను పాలల్లో నిదానంగా ఉడికిస్తేనే అది మెత్తగా, నోట్లో వేసుకోగానే కరిగిపోయేలా వస్తుంది. ఈ టేస్టీ రెసిపీ మీకోసం ప్రత్యేకంగా..' కావలసిన పదార్థాలు.. క్యారెట్ – 1/2 కిలో (తాజాగా తురిమినది) పాలు – 1/2 లీటరు (చిక్కటి పాలు అయితే ఇంకా మంచిది) చక్కెర – 100 నుంచి 150 గ్రాములు (రుచికి అనుగుణంగా) నెయ్యి – 4 నుంచి 6 టేబుల్ స్పూన్లు యాలకుల పొడి – 1/2 టీస్పూన్ డ్రై ఫ్రూట్స్ – జీడిపప్పు, బాదం, కిస్‌మిస్ (అవసరమైనన్ని) కోవా – 1/2 కప్పు (ఐచ్ఛికం – రుచి పెంచుతుంది) తయారీకి ముందు సూచనలు క్యారెట్లను శుభ్రంగా కడిగి, పలుచగా తురుముకోవాలి మందపాటి బాణలి లేదా నాన్‌స్టిక్ పాన్ ఉపయోగిస్తే కాలిపోవడం తగ్గుతుంది పాలను ముందే కొంచెం వేడి చేసి ఉంచుకుంటే వేగంగా కుక్ అవుతుంది తయారీ విధానం.. డ్రై ఫ్రూట్స్ వేయించడం.. ' ముందుగా ఒక బాణలిలో 1 టేబుల్ స్పూన్ నెయ్యి వేసి వేడి చేయాలి. అందులో జీడిపప్పు, బాదం వేసి లైట్ గోల్డెన్ కలర్ వచ్చే వరకు వేయించాలి. చివరలో కిస్‌మిస్ వేసి ఉబ్బే వరకు వేయించి పక్కన పెట్టుకోవాలి. క్యారెట్ వేయించడం.. అదే పాన్‌లో మరో 1–2 స్పూన్లు నెయ్యి వేసి తురిమిన క్యారెట్ వేసాలి. 5–7 నిమిషాలు మధ్య మంటపై వేయిస్తూ పచ్చి వాసన పోయే వరకు కలుపుతూ ఉండాలి. ఇది హల్వాకు మంచి ఫ్లేవర్ ఇస్తుంది. పాలు కలపడం డ ఉడికించడం.. ఇప్పుడు క్యారెట్‌లో పాలు పోసి బాగా కలపాలి. మోస్తరు మంటపై ఉంచి పాలు పూర్తిగా ఇంకే వరకు కలుపుతూ ఉండాలి. ఈ స్టేజ్‌లో క్యారెట్ మెత్తగా ఉడుకుతుంది మరియు మిశ్రమం చిక్కబడుతుంది. చక్కెర వేయడం.. పాలు ఎక్కువగా ఇంకిపోయిన తర్వాత చక్కెర వేసి బాగా కలపాలి. చక్కెర వేసిన వెంటనే మిశ్రమం మళ్లీ పలుచబడుతుంది. మళ్లీ అది చిక్కబడే వరకు కలుపుతూ ఉంచాలి. నెయ్యి డ కోవా కలపడం.. ఇప్పుడు మిగిలిన నెయ్యి వేసి కలపాలి. కోవా ఉపయోగిస్తే ఈ స్టేజ్‌లో వేసి బాగా కలపాలి. ఇది హల్వాకు రిచ్ టేస్ట్ ఇస్తుంది. ఫైనల్ టచ్.. చివరగా యాలకుల పొడి, వేయించి పెట్టుకున్న డ్రై ఫ్రూట్స్ వేసి బాగా కలిపి 2 నిమిషాలు ఉంచి స్టవ్ ఆఫ్ చేయాలి. సర్వింగ్ విధానం.. వేడిగా సర్వ్ చేస్తే రుచిగా ఉంటుంది చల్లారిన తర్వాత ఫ్రిజ్‌లో పెట్టి తిన్నా టేస్ట్ అద్భుతంగా ఉంటుంది పైగా కొంచెం నెయ్యి వేసి సర్వ్ చేస్తే ఇంకా రుచిగా ఉంటుంది అదనపు చిట్కాలు.. డార్క్ రెడ్ క్యారెట్స్ వాడితే హల్వా కలర్, టేస్ట్ ఇంకా బెటర్‌గా ఉంటుంది పాలు బదులుగా కొంత కండెన్స్డ్ మిల్క్ కలిపితే మరింత రిచ్ ఫ్లేవర్ వస్తుంది చక్కెర తగ్గించి జాగ్గరీ (బెల్లం) వాడినా హెల్తీ ఆప్షన్ హల్వా కాలిపోకుండా ఎప్పటికప్పుడు కలపడం చాలా ముఖ్యం తక్కువ నెయ్యి వాడాలంటే చివర్లో మాత్రమే వేసుకోవచ్చు



# సమ్మర్ స్పెషల్ "అరటిపండు ఆమ్లెట్" ఎలా చేయాలంటే ???

అరటిపండు ఆమ్లెట్ అంటే పేరు వినగానే కొంచెం కొత్తగా అనిపించొచ్చు, కానీ ఇది చాలా సింపుల్, టేస్టీ, హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ ఆప్షన్. కేవలం 5–10 నిమిషాల్లో తయారయ్యే ఈ వంటకం పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ నచ్చుతుంది. ముఖ్యంగా ప్రోటీన్, ఎనర్జీ ఎక్కువగా ఉండటం వల్ల ఇది ఉదయం ఆహారంగా తీసుకుంటే రోజంతా ఉత్సాహంగా ఉండటానికి సహాయపడుతుంది.అరటిపండు ఆమ్లెట్ ప్రత్యేకత ఏమిటి? ఈ వంటకం సాధారణ ఆమ్లెట్‌కు భిన్నంగా తీపి రుచితో ఉంటుంది. అరటిపండు సహజమైన తీపిని ఇస్తే, గుడ్లు ప్రోటీన్‌ను అందిస్తాయి. చక్కెర అవసరం లేకుండా హెల్తీగా తినొచ్చు. ఇది పిల్లలకు లంచ్‌బాక్స్‌లో పెట్టేందుకు కూడా బెస్ట్ ఆప్షన్. అవసరమైన పదార్థాలు.. గుడ్లు – 2 ' బాగా పండిన అరటిపండు – 1 తేనె – 1 టీ స్పూన్ (ఐచ్ఛికం) యాలకుల పొడి – చిటికెడు ఉప్పు – చిటికెడు వెన్న/



నెయ్యి/నూనె – అవసరానికి తయారీ విధానం.. 1. గుడ్ల మిశ్రమం: ఒక బౌల్‌లో గుడ్లను పగలగొట్టి బాగా చిలక కొట్టాలి. 2. అరటిపండు కలపడం: బాగా పండిన అరటిపండును మెత్తగా మాష్ చేసి గుడ్లలో కలపాలి. 3. రుచులు జోడించడం: తేనె, యాలకుల పొడి, చిటికెడు ఉప్పు వేసి మిశ్రమాన్ని బాగా కలపాలి. 4. వండటం: పాన్‌ను వేడి చేసి, వెన్న లేదా నెయ్యి వేసి మిశ్రమాన్ని పోసి తక్కువ మంటపై 2–3 నిమిషాలు ఉడికించాలి. 5. సర్వింగ్: ఒక వైపు బాగా కాలిన తర్వాత తిరగేసి మరో వైపు కూడా బంగారు రంగు వచ్చే వరకు కాల్చి ప్లేట్‌లోకి తీసుకోవాలి.గుడ్లలోని ప్రోటీన్ కండరాల నిర్మాణానికి సహాయపడుతుంది అరటిపండులో పొటాషియం ఉండటం వల్ల శక్తి త్వరగా అందుతుంది పిల్లల గ్రోత్‌కు, పెద్దల ఫిట్‌నెస్‌కు మంచిది వర్కౌట్ తర్వాత తీసుకుంటే ఇన్‌స్టంట్ ఎనర్జీ అందిస్తుంది చిట్కాలు.. బాగా పండిన అరటిపండు ఉపయోగిస్తేనే మంచి రుచి వస్తుంది తక్కువ మంటపై వండితే ఆమ్లెట్ మెత్తగా వస్తుంది నాన్‌స్టిక్ పాన్ ఉపయోగిస్తే అంటుకోదు జిమ్ చేసే వారు చక్కెర లేకుండా తీసుకుంటే బెటర్ ఎవరికీ బాగా ఉపయోగపడుతుంది..? బరువు తగ్గాలనుకునే వారు జిమ్/ఫిట్‌నెస్ ఫాలో అయ్యే వారు పిల్లలకు హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ ఇవ్వాలనుకునే తల్లిదండ్రులు త్వరగా రెడీ అయ్యే ఆహారం కావాలనుకునేవారు



# ఫిష్ తో ఇవి గానీ కలిపి తింటే ఫినిష్షైపోతారు



చేపలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి లీన్ ప్రొటీన్, గుండె ఆరోగ్యానికి అవసరమైన ఒమేగా–3 కొవ్వు ఆమ్లాలకు గొప్ప మూలం. మెదడు పనితీరు, గుండె ఆరోగ్యం, మొత్తం శారీరక శ్రేయస్సును ప్రోత్సహిస్తాయి. కొన్ని ఆహార పదార్థాలతో కలిపి చేపలను తీసుకున్నప్పుడు జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు, పోషకాల శోషణ తగ్గి అసౌకర్యానికి దారితీయవచ్చు. చర్మ సంబంధిత ఇబ్బందులు సైతం తలెత్తే ప్రమాదం ఉంది. 1. పాల ఉత్పత్తులు: చేపలను పాలు, పెరుగు, జున్ను వంటి పాల ఉత్పత్తులతో కలిపి తినడం జీర్ణక్రియకు ఇబ్బంది కలిగిస్తుంది. ఈ కలయిక కడుపు ఉబ్బరం, కడుపు నొప్పులు, దద్దుర్లు లేదా మొటిమలు వంటి సమస్యలకు దారితీయవచ్చు. చేపలు, పాల ఉత్పత్తులు రెండింటిలోనూ ఉన్న అధిక ప్రొటీన్ జీర్ణక్రియకు అంతరాయం కలిగిస్తాయి. తీవ్ర అలసటకు గురి చేస్తాయి. లాక్టోస్ ఇరిటేషన్ ఉన్నవారికి తిమ్మిర్లు, విరేచనాలు వంటి తీవ్ర రియాక్షన్లు ఎదురవ్వొచ్చు. ' 2. పుల్లని పండ్లు: నిమ్మకాయలు, నారింజ వంటి పుల్లని పండ్లను చేపలతో కలిపి తీసుకోవడం అజీర్ణం, కడుపు ఉబ్బరానికి కారణమవుతుంది. పండ్లలోని అధిక ఆమ్లత్వం చేపలలోని ప్రొటీన్ల జీర్ణక్రియకు అంతరాయం కలిగిస్తుంది. ఇది క్రమంగా పోషకాలు, ముఖ్యంగా ప్రొటీన్, ఖనిజాల శోషణను ప్రభావితం చేస్తుంది. గుండెల్లో మంట లేదా ఆసిడ్ రిఫ్లక్స్‌కు దారి తీస్తుంది. 3. అధిక ఆమ్ల పానీయాలు: కోలా లేదా కార్బోనేటెడ్ పానీయాలు వంటి అధిక ఆమ్ల పానీయాలను చేపలతో కలిపి తీసుకోకూడదు. జీర్ణక్రియకు ఆటంకం. ఈ కలయిక కడుపు ఉబ్బరం, అసౌకర్యానికి దారితీస్తుంది. కార్బోనేషన్ గ్యాస్‌ను సృష్టించి, బరువుగా అనిపించడం లేదా వికారం వంటి భావాలను పెంచుతుంది. ఇవి ఒమేగా–3 కొవ్వు ఆమ్లాలు, ప్రొటీన్‌లతో సహా చేపల నుండి అవసరమైన పోషకాల శోషణను కూడా తగ్గిస్తాయి. 4. పప్పుధాన్యాలు: చేపలను ధాన్యాలు లేదా బీన్స్ వంటి పప్పుధాన్యాలతో కలిపి తినడం అజీర్ణం, కడుపు ఉబ్బరానికి దారితీస్తుంది. చేపలు, పప్పుధాన్యాలు రెండింటిలోనూ ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని కలిపి తినడం వల్ల జీర్ణ వ్యవస్థపై భారం పడి, జీర్ణక్రియ మందగిస్తుంది. ఇది అదనపు గ్యాస్ లేదా పొత్తికడుపు నొప్పికి దారి తీయవచ్చు. ముఖ్యంగా జీర్ణ సంబంధిత సున్నితత్వం ఉన్నవారిలో తీవ్ర సమస్యలు తలెత్తుతాయి. " 5. ఆల్కహాల్: చేపలతో ఆల్కహాల్ తాగడం వల్ల జీర్ణక్రియ, పోషకాల శోషణ దెబ్బతింటాయి. ఆల్కహాల్, ప్రొటీన్లను విచ్ఛిన్నం చేసే ఎంజైమ్‌లకు ఆటంకం కలిగిస్తుంది. దీనివల్ల జీర్ణ సమస్యలు, పోషకాల శోషణ తగ్గుతుంది. ఆసిడిటీ లేదా గ్యాస్ట్రైటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. కాలేయంపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. 6. పుట్టగొడుగులు: చేపలను పుట్టగొడుగులతో కలిపి తినడం జీర్ణ వ్యవస్థకు కష్టం.




# కేకేఆర్ కొంపముంచిన ఆశ.. ఆ రెండు తప్పిదాలే ఓటమికి కారణం!

ఐపీఎల్ 2026 సీజన్లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ 65 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలైంది. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ పోరులో ఓ దశలో కేకేఆర్ గెలిచేలా కనిపించినా.. ఇద్దరు కీలక బ్యాటర్లు రనౌట్ అవ్వడం మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఆ రెండు బ్లండర్స్ కేకేఆర్ పతనాన్ని శాసించాయి.227 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఉన్న కేకేఆర్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. పవర్ ప్లే ఆఖరి బంతి వద్ద కామెరూన్ గ్రీన్, అంగ్క్రిష్ రఘువంశీ మధ్య సరైన అవగాహన లేకపోవడంతో గ్రీన్ (2) వింతగా రనౌట్ అయ్యాడు. ఆ సమయంలో కేకేఆర్ జట్టు స్కోరు 3 వికెట్లు కోల్పోయి 74 పరుగుల వద్ద ఉంది. అనంతరం ఇన్నింగ్స్ చక్కదిద్దుచున్న సమయంలో 11వ ఓవర్లో అంగ్క్రిష్ రఘువంశీ మరో తప్పు చేశాడు. రింకూ సింగ్‌తో అనవసరమైన పరుగు కోసం ప్రయత్నించి రఘువంశీ కూడా రనౌట్ అయ్యాడు. అసలు అక్కడ పరుగు తీసే అవకాశమే లేకపోయినా రిస్క్ తీసుకోవడం కేకేఆర్ ఆశలపై నీళ్లు చల్లింది. ఈ రెండు వికెట్లు పడకుండా ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేదని విశ్లేషకులు భావిస్తున్నారుకేకేఆర్ ఇన్నింగ్స్ ప్రారంభంలో ఫిన్ అలెన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 7 బంతుల్లోనే 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 28 పరుగులు పిండుకున్నాడు. అజింక్య రహానే (8) నెమ్మదిగా ఆడినా, అంగ్క్రిష్ రఘువంశీ మాత్రం ఎదురుదాడి కొనసాగించాడు. పార్ట్ టైమ్ స్పిన్నర్ అభిషేక్ శర్మ ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు బాదిన రఘువంశీ.. కేవలం 20 బంతుల్లోనే జట్టు స్కోరును 50 దాటించాడు. కానీ అతని దూకుడు రనౌట్ రూపంలో



ముగిసింది.అంతకుముందు బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 226 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ కేవలం 5.2 ఓవర్లలోనే 82 పరుగులు జోడించి కేకేఆర్ బౌలర్లను ఉతికి ఆరేశారు. మధ్యలో వికెట్లు పడినా, హెన్రిచ్ క్లాసెన్ (35 బంతుల్లో 52) ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. చివర్లో నితీష్ కుమార్ రెడ్డి (39) మెరుపులు మెరిపించడంతో హైదరాబాద్ ఈ సీజన్‌లో మొదటి విజయాన్ని అందుకుంది.కేకేఆర్ బ్యాటర్ల మధ్య సమన్వయ లోపం వల్ల రనౌట్లు వాళ్ల కొంపముంచాయి. ఇన్నింగ్స్ మొత్తంలో 46 పరుగుల భాగస్వామ్యమే అత్యధికం కావడం కేకేఆర్ బలహీనతను చూపిస్తోంది. పవర్ ప్లేలోనే 80కి పైగా పరుగులు సమర్పించుకోవడం బౌలర్ల వైఫల్యానికి అద్దం పడుతోంది. చివరకు రింకూ సింగ్ (35) పోరాడినా, సహకారం లేకపోవడంతో కేకేఆర్ 16 ఓవర్లలోనే 161 పరుగులకు కుప్పకూలింది.

# చెపాక్‌లో చెన్నై పోరు.. పంజాబ్‌తో బోణీ కొట్టేనా?

ఐపీఎల్ 2026లో భాగంగా శుక్రవారం మరో ఆసక్తికర పోరుకు తెరలేవనుంది. ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్(ఊఇ), పటిష్ఠమైన పంజాబ్ కింగ్స్(ఖఃఖా) జట్లు తలపడనున్నాయి. తొలి మ్యాచ్‌లో ఓడిన సీఎస్కే.. ఈసారి తన హోమ్‌గ్రౌండ్ చెపాక్‌లో బోణీ కొట్టాలని పట్టుదలగా ఉంది. గత మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో భారీ ఓటమితో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో ఉన్న చెన్నై.. నేటి మ్యాచ్‌లో పంజాబ్‌ను కట్టడిచేయాలని చూస్తోంది. మరోవైపు.. గుజరాత్ టైటాన్స్‌పై అద్భుత విజయం సాధించిన పంజాబ్ కింగ్స్ అదే ఊపులో చెన్నైనూ మట్టికరిపించాలని ఆతృతగా ఉంది.చిదంబరం స్టేడియం(చెపాక్) అంటే ఒకప్పుడు సీఎస్కే జట్టుకు కంచుకోటగా ఉండేది. కానీ గత సీజన్‌లో ఇక్కడ జరిగిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదింట్లో ఓడింది. అటు.. మూడు సీజన్లుగా పంజాబ్ కింగ్స్ మాత్రం.. ఈ వేదికపై విజయాల పరంపర



కొనసాగిస్తోంది. అయితే.. ఈ పోరుకు ముందు ఇరు జట్లలో చూడదగిన, మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసే ఆటగాళ్లు కొందరున్నారు. ప్రధాన పోటీ వీరి మధ్యే ఉంటుందని పలువురు క్రీడానిపుణులు విశ్లేషిస్తున్నారు.పంజాబ్ తరఫున అర్ష్‌దీప్ సింగ్ కొత్త బంతిని అందుకోనుండగా.. రుతురాజ్ గైక్వాడ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నాడు. ఐపీఎల్‌లో అర్ష్‌దీప్ బౌలింగ్లో రుతురాజ్ ఇప్పటివరకు 114.28 స్ట్రైకరేట్‌తో 40 పరుగులు మాత్రమే చేసి.. మూడుసార్లు అవుటయ్యాడు. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన జట్టుకు ఆరంభంలోనే గైక్వాడ్ వికెట్ కోల్పోవడం గట్టి దెబ్బ అవుతోంది. మరి నేటి మ్యాచ్‌లో గైక్వాడ్ అర్ష్‌దీప్‌పై ఆధిపత్యం చెలాయిస్తాడా లేక మరోసారి తడబడి వికెట్ సమర్పించుకుంటాడా చూడాలి.గత మ్యాచ్‌లో విఫలమైన శ్రేయాస్ అయ్యర్.. నేడు చెలరేగడానికి ఉవ్విళ్లూరుతున్నాడు. అయితే.. అతను నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగనుండటంతో మధ్య ఓవర్లలో బ్యాటింగ్ చేసే అవకాశముంది. ఒకవేళ టాపార్డర్ విఫలమైతే అయ్యర్ త్వరగా క్రీజులోకి రావచ్చు. అలా అయితే.. అతడికి ఖలీల్ అహ్మద్ నుంచి సవాల్ ఎదురుకానుంది. ఐపీఎల్‌లో ఖలీల్ బౌలింగ్లో అయ్యర్ 33 పరుగులు మాత్రమే చేసి, మూడుసార్లు ఔట్ అయ్యాడు.ఐపీఎల్‌లో యుజ్వేంద్ర చాహల్ తరచుగా సంజూ శాంసన్‌ను ఇబ్బంది పెడుతూనే ఉన్నాడు. సంజూ పవర్‌ప్లేలో వేగంగా పరుగులు చేయాల్సిన అవసరం ఉంది. ఇద్దరి మధ్య పోరులో శాంసన్‌పై చాహల్‌దే పైచేయిగా ఉంది. ఈ లెగ్ స్పిన్నర్ బౌలింగ్లో తడబడుతున్న సంజూ.. ఇప్పటివరకు 12 ఇన్నింగ్స్‌లలో కేవలం 61 పరుగులే చేయగలిగాడు. ఐదుసార్లు అతడికి వికెట్ సమర్పించుకున్నాడు. ఈ లీగ్‌లో మరే ఇతర బౌలర్ కూడా సంజూను ఇన్నిసార్లు ఔట్ చేయకపోవడం గమనార్హం.

# మొయిన్ అలీ లబ డేవిడ్ వార్నర్.. డిష్యూం.. డిష్యూం!

ప్రస్తుతం జరుగుతున్న పాకిస్థాన్ సూపర్ లీగ్(ఖూఒ) 2026 సీజన్ సరికొత్త వివాదానికి తెరలేపింది. ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్, కరాచీ కింగ్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్, అదే జట్టు సభ్యుడైన ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ మొయిన్ అలీతో బహిరంగంగా గొడవకు దిగడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట విపరీతంగా వైరల్ అవుతోంది.గురువారం కరాచీ కింగ్స్, రావల్పిండీస్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ముగిసిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది. కరాచీ కింగ్స్ తరఫున ఆడుతున్న డేవిడ్ వార్నర్, మొయిన్ అలీ మధ్య ఏదో విషయంలో విభేదాలు తలెత్తాయి. ఆ వీడియోలో డేవిడ్ వార్నర్ చాలా కోపంగా కనిపిస్తూ మొయిన్ అలీపై అరుస్తున్నట్లు స్పష్టమవుతోంది. పరిస్థితి చేయి దాటిపోతుండటంతో జట్టులోని ఇతర సభ్యులు వచ్చి వారిద్దరినీ విడదీయాల్సి వచ్చింది. ఒకే జట్టులో ఉన్న ఇద్దరు సీనియర్ ప్లేయర్లు ఇలా గొడవపడటం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.విశేషమేమిటంటే.. ఈ గొడవ జరిగినప్పటికీ మ్యాచ్‌లో కరాచీ కింగ్స్ జట్టు అద్భుత విజయాన్ని అందుకుంది. కరాచీ కింగ్స్ ఈ సీజన్లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి 6 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. జట్టు విజయపథంలో ఉన్న సమయంలో ఇలాంటి అంతర్గత విభేదాలు బయటపడటం జట్టు యాజమాన్యానికి తలనొప్పిగా మారింది.లాహోర్లోని గడాఫీ స్టేడియంలో రావల్పిండీస్, కరాచీ కింగ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కరాచీ కింగ్స్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకుంది. రావల్పిండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 197 పరుగులు చేసింది. డారిల్ మిచెల్(65) టాప్ స్కోరర్‌గా నిలవగా.. కరాచీ బౌలర్ హసన్ అలీ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేదనలో కరాచీ కింగ్స్ 198 పరుగుల భారీ లక్ష్యాన్ని 19.2 ఓవర్లలోనే ఛేదించింది. ఆజం ఖాన్(74) మెరుపు ఇన్నింగ్స్ ఆడగా.. కెప్టెన్ డేవిడ్ వార్నర్ 50 పరుగులతో రాణించాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన కెప్టెన్, కీలక ఆటగాడి మధ్య



గొడవ ఎందుకు జరిగిందనేది ఇంకా అధికారికంగా వెల్లడి కాలేదు. కానీ డ్రెస్సింగ్ రూమ్ వాతావరణంపై ఇది ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అభిషేక్ శర్మకు జరిమానా.. మ్యాచ్ ఫీజులో 25 శాతం ఫైన్



కోల్‌కతా: ఐపీఎల్‌లో కోల్‌కతాతో గురువారం జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు సూపర్ విక్టరీ కొట్టిన విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌లో 65 రన్స్ తేడాతో ఎస్ఆర్‌హెచ్ విజయం నమోదు చేసింది. అయితే హైదరాబాదీ బ్యాటర్ అభిషేక్ శర్మ(కు ఈ మ్యాచ్‌లో ఫైన్ పడింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘిన ఘటనలో అతనికి ఓ డీమెరిట్ పాయింట్ కూడా వచ్చింది. మ్యాచ్ ఫీజులో అతనికి 25 శాతం జరిమానా విధించారు. ఆర్టికల్ 2.3 ప్రకారం లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు అంగీకరించాడు. మ్యాచ్ రిఫరీ విధించిన జరిమానాను ఆమోదించాడు. ప్రవర్తనా నియమావళిలోని లెవల్ 1 ఉల్లంఘనలకు పాల్పడితే, మ్యాచ్ రిఫరీ నిర్ణయమే ఫైనల్ అవుతుంది.ఈ మ్యాచ్‌లో అభిషేక్ కేవలం 21 బంతుల్లో 48 రన్స్ చేశాడు. భారీ స్ట్రోక్స్‌తో అలరించాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. ముజర్బానీ బౌలింగ్‌లో భారీ హుక్ షాట్‌కు ప్రయత్నించాడు అభిషేక్. అయితే అతను కొట్టిన బంతిని వరుణ్ చక్రవర్తి డీప్‌లో అందుకున్నాడు. ఆ క్యాచ్‌పై థార్డ్ అంపైర్ తన నిర్ణయాన్ని ప్రకటించాడు. టీవీ అంపర్ నితిన్ మీనన్ ఇచ్చిన నిర్ణయంపై అభిషేక్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో.. టీవీ అంపైర్‌ను అభిషేక్ తప్పుపట్టాడు. ఈ ఘటనలో ఐపీఎల్ చర్యలు తీసుకున్నది. హైదరాబాదీ ప్లేయర్‌కు జరిమానా విధించింది.

# 'నీకు సిగ్గులేదా'.. షాహిద్ అఫ్రిదిపై పాక్ ప్రజల ఆగ్రహం!

పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది తాజాగా సోషల్ మీడియాలో విడుదల చేసిన ఓ వీడియో సందేశం పట్ల పాక్ ప్రజలు తీవ్ర ఆగ్రవేశాలకు లోనవుతున్నారు. షాహిద్ అఫ్రిది ఇంధన ధరల పెంపుపై చేసిన కామెంట్లు ఆ దేశంలో పెనుదుమారాన్ని రేపుతున్నాయి. పాకిస్థాన్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరిన వేళ.. ఆయన ప్రభుత్వానికి మద్దతు తెలపాలని కోరడం ఈ వివాదానికి కారణమైంది. అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ వాతావరణం వల్ల ఇంధన సంక్షోభం ఏర్పడిందని.. ఇతర దేశాలతో పోలిస్తే పాకిస్థాన్ పరిస్థితి మెరుగ్గా ఉందని షాహిద్ అఫ్రిది పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం తీసుకునే కఠిన నిర్ణయాలను ప్రజలు సహనంతో స్వీకరించాలని, దేశాభివృద్ధి కోసం అందరూ సహకరించాలని అఫ్రిది పిలుపునిచ్చారు.ప్రస్తుతం పాకిస్థాన్ ప్రభుత్వం పెట్రోల్ ధరలను భారీగా పెంచింది. లీటరు పెట్రోల్‌పై 137 రూపాయలు, డీజిల్‌పై 184 రూపాయలు అదనపు భారం మోపడంతో కొత్త ధరలు వరుసగా.. రూ.458.40, రూ.520 లకు చేరుకున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంధన ధరలు పెరగడంతో నిత్యావసర ధరలు కూడా భారీగా పెరిగాయి.



ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్న సామాన్య పౌరుడికి లీటరు పెట్రోల్ కోసం 450 రూపాయలకు పైగా వెచ్చించడం పెను భారంగా మారింది. ఈ నేపథ్యంలో అఫ్రిది చేసిన "సహకరించండి" అనే కామెంట్స్ ప్రజల గాయాలపై కారం చల్లినట్లు అయ్యాయి.షాహిద్ అఫ్రిది వైరల్ కావడంతో పాకిస్థాన్ నెటిజన్లు ఆయనపై విరుచుకుపడుతున్నారు. ముఖ్యంగా 'హష్ట్రజీఎవశ్రీవబబ ంటతీతిటతి' (సిగ్గులేని అఫ్రిది) అనే ట్యాగ్‌తో విమర్శలు గుప్పిస్తున్నారు. "లగ్జరీ కార్లలో తిరిగే కోటీశ్వరుడైన షాహిద్ అఫ్రిదికి, సైకిల్ మీద వెళ్లే సామాన్యుడి కష్టాలు ఎలా తెలుస్తాయి?" అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడటం వల్ల ఆయనకు వ్యక్తిగత ప్రయోజనాలు ఉండొచ్చని.. అందుకే ప్రజల పక్షాన నిలవకుండా ప్రభుత్వ ఏజెంట్‌లా ప్రవర్తిస్తున్నారని నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. పెట్రోల్ ధరల పెంపును వ్యతిరేకించాల్సిన బాధ్యత ఉన్న సెలబ్రిటీలే ఇలా భరించమని చెప్పడం బాధ్యతారాహిత్యమని ప్రజలు మండిపడుతున్నారు.ఈ ధరల పెంపుపై పాక్ ప్రభుత్వం కూడా వివరణ ఇచ్చింది. ఇజ్రాయెల్, అమెరికా-ఇరాన్ దేశాల మధ్య నెలకొన్నఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ మార్కెట్లో చమురు సరఫరా దెబ్బతిందని.. దీని వల్ల దిగుమతి ఖర్చులు పెరిగాయని పాక్ మంత్రి అలీ పర్వైజ్ మాలిక్ స్పష్టం చేశారు. అయితే ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్థాన్‌కు ఈ ఇంధన ధరల పెంపు కోలుకోలేని దెబ్బ అని ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సామాన్యుడి ప్రాణాల మీదకు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఐపీఎల్ 2026: ముంబై ఇండియన్స్‌కు అదిరిపోయే న్యూస్..

ఐపీఎల్ 2026లో భాగంగా ముంబై ఇండియన్స్ తమ తొలి మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కోల్‌కతా విధించిన 221 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే ఛేదించి సత్తా చాటింది. తమ తదుపరి మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడేందుకు ముంబై సిద్ధమైంది.ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్ ఢిల్లీ క్యాపిటల్స్ శనివారం తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు ముంబై జట్టుకు ఓ శుభవార్త అందింది. న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ ఆ జట్టుతో చేరాడు. రేపటి మ్యాచ్‌కు ఈ బౌలింగ్ ఆల్‌రౌండర్ అందుబాటులో ఉండనున్నాడు. మిచెల్ శాంట్నర్ 2019లో ఐపీఎల్‌లో అడుగుపెట్టి.. ఐదు సీజన్ల పాటు చెన్నై సూపర్ కింగ్స్‌తో కొనసాగాడు. 2025 వేలానికి ముందు చెన్నై అతడిని వదిలించుకోగా.. ముంబై ఇండియన్స్ రూ. 2 కోట్ల కనీస ధరకు కొనుగోలు చేసింది.మరోవైపు ముంబై తుది జట్టులో శాంట్నర్‌కు ప్రస్తుత పరిస్థితుల్లో చోటు దక్కడం కష్టమే అయినా.. ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్ మంచి బ్యాకప్ ఆప్షన్‌గా పనిచేస్తాడని క్రీడా నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయడంలో ఇతడు ప్రత్యేకం. స్పిన్ కీలకంగా మారే అవకాశం ఉన్న ఢిల్లీ వంటి నెమ్మదైన పిచ్‌పై అతని ఉనికి చాలా కీలకం కావచ్చు.శాంట్నర్ గత సీజన్‌లో 13 మ్యాచ్‌లు ఆడి10 వికెట్లు పడగొట్టాడు. అలానే ఇప్పటి వరకు ఐపీఎల్‌లో 31 మ్యాచ్‌లు ఆడి 25 వికెట్లు కూల్చాడు. ఐపీఎల్ 2026లో భాగంగా ముంబై ఇండియన్స్‌కు చెందిన దాదాపు అందరు ప్లేయర్లు జట్టుతో చేరారు. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ విల్‌జాక్స్ మాత్రం ఎప్పుడు అందుబాటులోకి వస్తాడన్న దానిపై స్పష్టత లేదు.






# రామాయణ టీజర్ విడుదల




రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న సినిమా 'రామాయణ' ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. రాముడి పాత్రలో రణ్‌బీర్ ఆకట్టుకుంటున్నారు. వీఎఫ్‌ఎక్స్ ఈ టీజర్‌కు హైలైట్ గా నిలిచాయి. సుమారు రూ.4000కోట్లతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. మొదటి భాగం దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రభాస్ ఆదిపురుష్ అంతగా ఆకట్టుకోలేక పోయిన తరవాత వస్తున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు ఉన్నాయి. సీతగా సాయిపల్లవి నటిస్తుండగా, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. 'రామాయణ' ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై నటుడు రణ్‌బీర్ కపూర్ మీడియా మీట్‌లో మాట్లాడారు. ఇలాంటి అద్భుతమైన చిత్రాల్లో నటించాలని తాను అనుకున్నానని.. తన కల నెరవేరిందన్నారు. 2000లో విజువల్ ఆర్ట్స్‌కు సంబంధించి విదేశాల్లో శిక్షణ తీసుకున్నా. ఓసారి నా మిత్రుడు.. నువ్వు ఏం కావాలనుకుంటున్నావు? అమెరికాలోనే స్థిరపడి వర్క్ చేయాలనుకుంటున్నావా? అని అడిగాడు. మా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే సినిమాతో అమెరికా వస్తా అని బదులిచ్చా. ఈ సినిమాతో నా కల నెరవేరిందని రణ్‌బీర్ అన్నారు. ఇందులో నటించేందుకు మొదట తాను ఆసక్తి చూపించలేదన్నారు. తండ్రి అయ్యాక తన ఆలోచనా విధానంలో మార్పు వచ్చిందన్నారు. భయాన్ని వదిలి ధైర్యంగా ఈ సినిమాలో నటించేందుకు ముందుకొచ్చానని తెలిపారు.దీపావళి కానుకగా 'రామాయణ' తొలి భాగం ప్రేక్షకుల ముందుకురానుంది.




# ఏడేళ్ల కల సాకారం కాబోతోంది

## రామాయణ దర్శకుడు నితీశ్ తివారీ



బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, దర్శకుడు నితీశ్ తివారీ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న భారీ చిత్రం 'రామాయణ' సినిమాకు సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను గురువారం చిత్రబృందం విడుదల చేసింది. రాముడి పాత్రలో రణ్‌బీర్ లుక్ ఎలా ఉంటుందనేది ఈ వీడియోతో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దర్శకుడు నితీశ్ తివారీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ క్షణం కోసం తాను ఏడేళ్లుగా ఎదురుచూస్తున్నానని చెప్పారు. రామాయణ' కోసం సుమారు ఏడు సంవత్సరాల నుంచి వర్క్ చేస్తున్నా. చిత్రీకరణ ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. కాకపోతే, గత ఏడేళ్లలో ప్రతిక్షణం నాకు గుర్తుకొచ్చింది ప్రేక్షకులు మాత్రమే. ప్రేక్షకుల రియాక్షన్ ఎలా ఉంటుందా? అని ఎదురుచూస్తూ సమయాన్ని గడిపా. ఈరోజు మీ అందరి రియాక్షన్ చూసిన తర్వాత నా ఎదురుచూపులకు తగిన ప్రతిఫలం దక్కిందని నితీశ్ తివారీ అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం ప్రపంచవ్యాప్తంగా 10,000 మంది వర్క్ చేస్తున్నారని టీమ్ ప్రకటించింది.

# వారణాసిలో రాముడు ఎలా ఉంటాడో?

దర్శకధీరుడు రాజమౌళి ప్రస్తుతం టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో 'వారణాసి' అనే భారీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. గ్లోబల్ అడ్వెంచర్‌గా వస్తున్న ఈ సినిమా హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా.. దాదాపు వెయ్యి కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతోంది. ఈ సినిమాను రామాయణాన్ని టచ్ చేస్తూ ఊహకందని విధంగా.. విజువల్ వండర్‌గా రూపొందిస్తున్నాడు రాజమౌళి. దీంతో మహేష్ బాబు రాముడి లుక్ ఎలా ఉంటుందా? అని అంతా ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే వారణాసి వీడియో గ్లింప్స్ అదిరిపోయింది. తాజాగా బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ నటిస్తున్న 'రామాయణ' సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఇది చూసిన తర్వాత.. వారణాసి రాముడి లుక్ రివీల్ అయితే మాత్రం.. ఇలా ఉండదని అర్థమవుతోంది. రాముడిగా రణ్‌బీర్ కపూర్ లుక్ బాగున్నప్పటికీ.. రాజమౌళి రాముడు ఎలా ఉంటాడా అన్న ఆసక్తి మాత్రం పెరుగతోంది. ఎందుకంటే.. శ్రీరాముడి సీన్ షూట్ తర్వాత.. ఇన్ని రోజుల కష్టానికి ఈ ఒక్క షాట్ చాలు.. అని అనిపించిందని స్వయంగా మహేష్ బాబునే ఓసారి చెప్పుకొచ్చాడు. కాబట్టి.. లుక్స్ పరంగానే కాదు, విజువల్ పరంగాను వారణాసి టాప్ నాచ్ అనేలా ఉంటుందని చెప్పడంలో సందేహం అక్కర్లేదు.




# డెకాయిట్ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి

## అడవి శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్





టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. షనీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రివెంజ్ డ్రామా, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మేళవింపుగా రూపొందుతోంది. కథ, ట్రీట్‌మెంట్ పరంగా కొత్తదనం చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది.ఈ చిత్రంలో శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్ నటించడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను సృష్టించాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఇక తాజాగా సినిమా ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ అభిమానులతో సోషల్ మీడియా ద్వారా ముచ్చటిస్తూ కీలక ప్రకటన చేశాడు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'డెకాయిట్' ట్రైలర్‌ను ఏప్రిల్ 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించాడు. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరుగుతాయని మేకర్స్ ధీమాగా ఉన్నారు.ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో కనిపించనుండటం విశేషం. వారి పాత్రలు కథకు బలాన్ని అందించనున్నాయని టాక్ వినిపిస్తోంది. సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందిస్తుండగా, టెక్నికల్‌గా కూడా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని చిత్ర యూనిట్ చెబుతోంది.



# రణబాలిలో ఇంటెన్స్ లుక్‌లో విజయ్




విజయ్ దేవరకొండ హీరోగా, రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ అనం తపురంలో శరవేగంగా జరుగుతోంది. అయితే, తాజాగా ఈ షూటింగ్ స్పాట్ నుండి ఒక వీడియో లీక్ అయింది. ఇందులో విజయ్ దేవరకొండ మునుపెన్నడూ చూడని విధంగా చాలా ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడు. లీకైన ఫుటేజీలో విజయ్ ఉగ్రరూపంతో కనిపిస్తున్నాడు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డెలివరీ వాయిస్ మోడ్యులేషన్ పీక్స్‌లో ఉందనే చెప్పాలి. ఊర మాస్ డైలాగులు థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమనిపిస్తోంది. ఈ లీక్డ్ వీడియో చూస్తుంటే.. పవర్ ఫుల్ యాక్షన్స్ సీక్వెన్స్ తెరకెక్కిస్తున్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాలో విజయ్ బాడీ లాంగ్వేజ్, ఆ యాస ఆయన కెరీర్‌లోనే అత్యుత్తమంగా నిలుస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. 'ట్యాక్సీవాలా' తర్వాత విజయ్-రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. పైగా ఇందులో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. అయితే, లీకైన వీడియో చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నప్పటికీ, చిత్ర బృందం మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మధ్య వస్తున్న సినిమాలన్నీ కూడా ఇలాంటి లీకుల బారిన పడుతున్నాయి. మేకర్స్ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న లీకుల బెడద తప్పడం లేదు. కానీ, రణబాలి లీక్ మాత్రం.. రష్మికతో కలిసి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను కొట్టడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**